# తరంగాలు

## రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

**94949 23460**



ఎడిటర్ : రత్నం నారాయణ

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
సోమవారం
4 ఆగస్టు 2025
సంపుటి : 351
సంచిక : 2
పేజీలు : 8
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa

Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna





# పంద్రాగస్టున మరో కొత్త పథకం

**పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న చిన్నారుల కోసం సీఎం రేవంత్ నిర్ణయం**

- మంత్రి సీతక్క ప్రతిపాదనలకు ఓకే
- రూ.100 కోట్లు వెచ్చించాలని సర్కారు నిర్ణయం
- కొత్త స్కీమ్ కోసం పలు పేర్ల పరిశీలన
- నవంబరు 19 నాటికి వెయ్యి అంగన్‌వాడీల నిర్మాణం

హైదరాబాద్

స్వాతంత్య్ర దినోత్సవమైన ఈనెల 15న ఒక కొత్త పథకాన్ని ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. తెలంగాణలో పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న చిన్నారుల కోసం ఈ స్కీమును ఏర్పాటు చేయబోతున్నారు. ఇందుకోసం రూ.100 కోట్లను మంజూరు చేయాలంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ మేరకు మహిళా శిశు సంక్షేమశాఖ మంత్రి సీతక్క చేసిన ప్రతిపాదనలకు సీఎం ఓకే చెప్పారు. 2021లో నిర్వహించిన జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే

-మిగతా 2 లో



## రాష్ట్రపతి ముర్ముతో ప్రధాని మోడీ భేటీ

- అనంతరం అమిత్ షా కూడా

న్యూఢిల్లీ

రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదివారం సమావేశమయ్యారు. బీహార్‌లో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియ అత్యంత అప్రజాస్వామికమని ప్రతిపక్షాలు విమర్శలు గుప్పిస్తుండటంతో, మరోవైపు పెహల్గాం ఉగ్రవాద దాడి, ఆపరేషన్ సిందూర్ అంశాలపైనా, భారత్, పాక్ మధ్య ఘర్షణలు ఆపింది తానేనంటూ అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ పదేపదే చేసిన ప్రకటనలపైనా, అలాగే సుంకాల పెంపు పైనా, మణిపూర్‌లో అనిశ్చితిపైనా, ఇతర ప్రజాసమస్యలపై మోడీ సర్కార్ తీరును నిలదీయడంతో పార్లమెంటులో ప్రతిష్టంభన నెలకొన్న సంగతి విదితమే. ఈ నేపథ్యంలో మోడీ రాష్ట్రపతితో సమావేశం కావడం చర్చనీయాంశమైంది.

-మిగతా 2 లో





## ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌కు కర్రుకాల్చి వాతపెట్టాలి

- ఉప ఎన్నికల్లో మళ్లీ గులాబీ జెండా ఎగరాలి
- అబద్ధపు హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది
- కూట్లో రాయి తెయ్యలేని వాడు, ఎట్లో రాయి తీస్తా అని రేవంత్ మాట్లాడుతున్నాడు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు

హైదరాబాద్

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మళ్లీ గులాబీ జెండా ఎగరాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు అన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం కార్యకర్తల సమావేశంలో కేటీఆర్ పాల్గొని మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీకి పట్టం కట్టిన గ్రేటర్ హైదరాబాద్ ప్రజలకు శిరస్సు వంచి నమస్కరిస్తున్నానన్నారు. బీఆర్ఎస్ పార్టీకి 50వేల మంది కార్యకర్తల సభ్యత్వం ఉన్న నియోజకవర్గం జూబ్లీహిల్స్ నియోజకవర్గమని.. ఉప ఎన్నికల్లో

-మిగతా 2 లో



## వచ్చే ఏడాది మార్చికల్లా రష్యాలో హై స్పీడ్ రైల్ నెట్‌వర్క్

**ప్రణాళికలు సిద్ధం చేయాలన్న పుతిన్**

మాస్కో

: రష్యాలో వచ్చే ఏడాది మార్చికల్లా హై స్పీడ్ రైల్ నెట్‌వర్క్‌ను నిర్మించేందుకు రోడ్‌మ్యాప్‌ను అభివృద్ధి పరచాల్సిందిగా ఆ దేశ అధ్యక్షులు వ్లాదిమిర్ పుతిన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. రష్యా ప్రభుత్వం, రష్యా రైల్వేస్‌తో కలిసి ఈ నెట్‌వర్క్ రూపకల్పనకు ఒక అభివృద్ధి నమూనాను రూపొందిస్తుందని అధ్యక్ష భవనం క్రెమ్లిన్ తెలిపింది.హై స్పీడ్ రైలు మార్గాలు వేసేందుకు గానూ ప్రతి ప్రాజెక్టును అమలు చేసేందుకు నిర్దిష్ట కాలపరిమితులు, ప్రామాణికాలు వుంటాయని పేర్కొంది. మాస్కో-సెయింట్ పీటర్స్‌బర్గ్ హై స్పీడ్ రైల్వే లైన్ కోసం తొలి దశ నిధులుగా జాతీయ సంపద నిధి నుండి కేటాయించిన 300 బిలియన్ల రూబుల్స్ (దాదాపు 370కోట్ల అమెరికన్ డాలర్లు)ను వినియోగించేందుకు గల ప్రణాళికల గురించి చెప్పాల్సిందిగా ప్రభుత్వాన్ని, ఎస్‌బర్ బ్యాంక్‌ను పుతిన్ ఆదేశించారు. దీనిపై నివేదిక అక్టోబరు ఒకటో తేదీ కల్లా రావాల్సివుంది. రష్యాలోనే తొలి

-మిగతా 2 లో

# మన వాటాలో ఒక్క నీటి చుక్కనూ వదులుకోం

- కృష్ణ, గోదావరి జలాల వినియోగంలో గత పాలకుల వైఫల్యం
- 10 వేల మెట్రిక్ టన్నుల గోదాం నిర్మాణానికి శంకుస్థాపన
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

ముదిగొండ

కృష్ణా, గోదావరి నదుల్లో ఉన్న తెలంగాణ వాటాలో ఒక్క నీటి చుక్కను కూడా వదులుకునే ప్రసక్తే లేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు స్పష్టం చేశారు. ఆదివారం ఖమ్మం జిల్లా ముదిగొండ మండలంలో డిప్యూటీ సీఎం భట్టి పర్యటించారు. కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, పోలీస్ కమిషనర్ సునీల్ దత్, వేర్ హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ లక్ష్మీతో కలిసి



కమలాపురం గ్రామంలో రూ.10 కోట్లతో నిర్మించనున్న 10 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాం నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జరిగిన బహిరంగ సభలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. రాష్ట్రంలో 5.91 లక్షల మెట్రిక్ టన్నుల గోడౌన్ సామర్థ్యం ఉన్నాయని, మరో 10.75 లక్షల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గిడ్డంగుల కోసం గిడ్డంగుల సంస్థ ద్వారా నిర్మాణానికి కృషి

-మిగతా 2 లో




## సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యం

- మతం పేరుతో రాజకీయం ఎల్లకాలం చెల్లదు
- బీఆర్ఎస్‌లో నాలుగు ముక్కలాట
- ఆర్థిక నిర్బంధం ఉన్నా.. పథకాలు అమలు చేస్తున్నాం
- ఏఐసీసీ రాష్ట్ర ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ , టీపీసీసీ ప్రెసిడెంట్ బొమ్మ మహేశ్ కుమార్‌గౌడ్
- ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కాంగ్రెస్ నాయకులతో సమావేశం

నిజామాబాద్

సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యమని, మతం పేరుతో రాజకీయాలు ఎల్లకాలం చెల్లవని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేశ్‌కుమార్‌గౌడ్ అన్నారు. దేవుడు, గుళ్లు మతం వేరని.. రాజకీయాలు వేరని.. మత రాజకీయాలు భవిష్యత్తు తరాలకు తీవ్ర నష్టం చేకూర్చుతాయని తెలిపారు. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌లో కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ముఖ్య కార్యకర్తల, నాయకుల సమావేశం నిర్వహించారు. పార్టీ పరిస్థితి, పథకాల అమలు తీరుతెన్నులు,

-మిగతా 2 లో



# నేటి నుంచి షూటింగులు బంద్ ?

- 30శాతం వేతనాన్ని పెంచితేనే హాజరుకావాలి
- తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ కీలక నిర్ణయం

హైదరాబాద్

నేటి (సోమవారం) నుంచి 30శాతం వేతనాన్ని పెంచిన నిర్మాతల చిత్రాల షూటింగ్‌లకు మాత్రమే హాజరు కావాలని లేనిపక్షంలో షూటింగ్‌లకు హాజరు కావద్దని పరిశ్రమలోని 24 క్రాఫ్ట్స్‌కి సంబంధించి కార్మిక సంఘాల నాయకులకు తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయీస్ ఫెడరేషన్ (టీఎఫ్ఐఈఎఫ్) సూచించింది. కార్మికుల వేతనాల పెంపు విషయమై గత కొన్ని నెలలుగా కార్మిక సంఘాలకు, నిర్మాతలకు మధ్య చర్చలు జరుగుతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ఫెడరేషన్ ఆదివారం సర్వసభ్య సమావేశాన్ని నిర్వహించింది. ఈ మేరకు సమావేశంలో తీసుకున్న కీలక నిర్ణయాలపై

-మిగతా 2 లో

## అవయవ దానాల్లో తెలంగాణ టాప్

- కేంద్ర ఆరోగ్య శాఖ వెల్లడి
- 'జీవన్‌దాన్'కు అవార్డు ప్రదానం

హైదరాబాద్,

అవయవ దానాల్లో తెలంగాణ దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. నిరుడు దేశవ్యాప్తంగా ప్రతి 10లక్షల మంది జనాభాకు సగటున 0.8, తెలంగాణలో 4.88 అవయవ దానాలు జరిగాయని కేంద్ర ఆరోగ్య శాఖ

-మిగతా 2 లో




## నేడు రాష్ట్ర క్యాబినెట్



**కొత్త రేషన్ కార్డుల జారీ, యూరియా కొరత తదితరాంశాలపై చర్చించే అవకాశ**

హైదరాబాద్

రాష్ట్ర మంత్రివర్గం నేడు భేటీ కానుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన మధ్యాహ్నం రెండు గంటలకు హైదరాబాద్‌లోని సచివాలయంలో క్యాబినెట్ సమావేశం జరగనుంది. కాళేశ్వరం కమిషన్ ఇచ్చిన రిపోర్టు సారాంశాన్ని త్రిసభ్య

-మిగతా 2 లో

## లిల్లీపుట్ నాయకుడు నాపై విమర్శలు చేస్తున్నాడు

- సొంత పార్టీ నేతలపై ఎమ్మెల్సీ కవిత తీవ్ర అసంతృప్తి
- 'లిల్లిపుట్' అంటూ జగదీశ్‌రెడ్డిపై ఫైర్
- తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలను ఎవరూ ఖండించ లేదంటూ ఆగ్రహం
- విలేకర్ల సమావేశంలో తీవ్ర స్థాయిలో విమర్శలు
- నేటి నుంచి ఇందిరాపార్కు వద్ద దీక్ష

హైదరాబాద్

ఒకవైపు ఆవేదన.. మరోవైపు అసంతృప్తి వెరసి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర మనో వేదనకు గురవుతున్నారు. సొంత పార్టీ నేతలు తన పట్ల అనుసరిస్తున్న ధోరణిపై ఆమె అసహనాన్ని వ్యక్తం చేస్తున్నారు. మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే తన పట్ల, తన ఉద్యమాల పట్ల చేసిన వ్యాఖ్యలపై కవిత

-మిగతా 2 లో



ఎడిటర్ : రత్నం వారరాజా RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

# పంద్రాగస్టున మరో కొత్త పథకం

(మొదటి తరువాయి)

(ఎన్‌హెచ్‌ఎఫ్‌ఎస్‌-5) ప్రాతిపదికన ఈ పథకాన్ని రూపొందించినట్టు అధికారులు తెలిపారు. కరోనా సమయంలో రాష్ట్రంలోని చిన్నారుల్లో అత్యధిక మంది పౌష్టికాహార లోపంతో బాధపడ్డారని ఆ సర్వే తేల్చి చెప్పింది. ఈ క్రమంలో రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కారు అధికారంలోకి వచ్చిన తర్వాత అంగన్‌వాడీల పనితీరుపై ఎప్పటికప్పుడు సమీక్షలు, తనిఖీలు నిర్వహించటంతోపాటు రోజువారీ పిల్లల హాజరు శాతాన్ని పరిశీలించటం తదితర కార్యక్రమాలను చేపట్టారు. ఆయా కేంద్రాలకు రాని పిల్లల గురించి వాకబు చేసి, వారి తల్లిదండ్రులకు పౌష్టికాహారం ప్రాధాన్యతను వివరించి చెప్పటం ద్వారా తిరిగి చిన్నారులను అంగన్‌వాడీలకు రప్పించారు. వీటితోపాటు ఆ కేంద్రాల గోడలపై రంగురంగుల పెయింటింగ్స్ వేయించటం ద్వారా పిల్లలను ఆకర్షించారు. ఫలితంగా పరిస్థితి కొంత అదుపులోకి వచ్చింది, కానీ పూర్తి స్థాయిలో ఆ సమస్యకు పరిష్కారం దొరకలేదు. ఈ నేపథ్యంలో ఎన్‌హెచ్‌ఎఫ్‌ఎస్‌లోని డేటా ఆధారంగా కొత్త పథకానికి రూపకల్పన చేశారు. ముఖ్యంగా రాష్ట్రంలోని కొంత మంది పిల్లల్లో (ఐదేండ్లలోపు) ఎదుగుదల ఆగిపోవటం, వయస్సుకు తగ్గ బరువు, ఎత్తు లేకపోవటం, ఎనీమియా (రక్త హీనత)తో బాధపడుతుండటం తదితర లక్షణాలు, రుగ్మతలను గుర్తించారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం అంగన్‌వాడీల్లో అందించే ఆహార పదార్థాలకుతోడు మరిన్ని పోషక విలువలు ఉండే పౌష్టికాహారాన్ని అందించనున్నారు. ఇప్పటిదాకా అంగన్‌వాడీల్లో మధ్యాహ్న భోజనం మాత్రమే అందించే వెసులుబాటు ఉంది. ఇప్పుడు ఉదయం పూట బలవర్ధకమైన టిఫిన్ కూడా అందించాలని నిర్ణయించారు. బొంబాయి రవ్వతో చేసిన ఉప్మా, ఎగ్ బిర్యానీ తదితర వంటకాలను కొత్త మెనూలో చేర్చనున్నారు. ఏడు నెలల నుంచి మూడేండ్లలోపు పిల్లలకు నెలకు 16 గుడ్లు, మూడు నుంచి ఆరేండ్ల లోపు పిల్లలకు నెలకు 30 గుడ్లు, కౌమారదశలోని అమ్మాయిలకు తృణ ధాన్యాలు, పల్లీలతో చేసిన చిక్కీలను రోజుకొకటి చొప్పున నెలకు 30 చిక్కీలను అందించనున్నారు. మూడేండ్లలోపు చిన్నారులు అంగన్‌వాడీలకు వచ్చే పరిస్థితి ఉండదు. కాబట్టి వారికి నేరుగా ఆయా ఆహార పదార్థాలను ఇంటికే పంపేందుకు చర్యలు చేపట్టనున్నారు.

కాగా ఈ కొత్త పథకానికి పోషణ తెలంగాణ, పౌష్టిక తెలంగాణ, పుష్టి తెలంగాణ తదితర పేర్లు పరిశీలనలో ఉన్నట్టు ఉన్నతాధికార వర్గాలు తెలిపాయి. వీటిలో ఏదో ఒక పేరును త్వరలోనే ఖరారు చేయనున్నారు. దేశంలో సమీకృత మాతా శిశు అభివృద్ధి (ఐసీడీఎస్) పథకాలను మాజీ ప్రధాని ఇందిరాగాంధీ ప్రారంభించారనీ అధికారవర్గాలు తెలిపాయి. అందువల్ల ఆమె జయంతి రోజైన నవంబరు 19 నాటికి రాష్ట్రంలో వెయ్యి అంగన్‌వాడీలను కొత్తగా నిర్మించి, ప్రారంభించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం రాష్ట్రంలో మొత్తం 35,781 అంగన్‌వాడీ సెంటర్లు ఉండగా, వీటిలో 11,845 సొంత భవనాల్లోనూ, 12,298 అద్దె బిల్డింగుల్లోనూ, మరో 11,638 ఎలాంటి అద్దె లేని భవనాల్లోనూ కొనసాగుతున్నాయి.

ఎన్‌ఎఫ్‌హెచ్‌ఎస్‌-5 సర్వే ప్రకారం రాష్ట్రంలో పౌష్టికాహారలోపంతో బాధపడుతున్న పిల్లల పరిస్థితి

1) ఎదుగుదల సరిగా లేని పిల్లలు (ఐదేండ్ల లోపు)-33.1 శాతం
2) బలహీనంగా ఉన్న పిల్లలు (ఐదేండ్ల లోపు)- 21.7 శాతం
3) వయస్సుకు తగ్గ ఎత్తు లేకపోవటం (ఐదేండ్ల లోపు)-31.8 శాతం
4) ఎనీమియాతో బాధపడుతున్న వారు (ఆర్నెల్ల నుంచి 59 నెలల వరకు)-70 శాతం
5) ఎనీమియాతో బాధపడుతున్న మహిళలు (15 నుంచి 49 ఏండ్లు)-57.6 శాతం
6) ఎనీమియాతో బాధపడుతున్న కౌమారదశలోని బాలికలు (15 నుంచి 19 ఏండ్లు)-64.7 శాతం
7) శిశువు పుట్టగానే ముర్రుపాలు పట్టగలుగుతున్న బాలింతలు -37.1 శాతం
8) అప్పుడే పుట్టిన శిశువు నుంచి ఆర్నెల్ల పిల్లల వరకు పాలివ్వగలుగుతున్న తల్లులు -68.2 శాతం

# ఉప ఎన్నికల్లో కాంగ్రెస్‌కు కర్రుకాల్చి వాతపెట్టాలి

(మొదటి తరువాయి)

మళ్లీ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలువాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అనేక సంక్షేమ పథకాలు ఆగిపోయాయన్నారు. అబద్ధపు హామీలతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. అధికారంలోకి వచ్చాక బస్తీల్లో ఉండే పేదల ఇండ్లు కూల్చుతున్నదని మండిపడ్డారు.సీఎం రేవంత్ కొడంగల్ నియోజకవర్గంలో ఎఫ్‌టీఎల్‌లో ఇల్లు కట్టుకున్నాడని.. హైదరాబాద్‌లో రేవంత్, ఆయన సోదరుడు తిరుపతి రెడ్డి ఇల్లు ఎఫ్‌టీఎల్‌లోనే ఉందని.. ఇలా చెప్పుకుంటే పోతే కాంగ్రెస్ నేతల ఇండ్లన్నీ బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్‌లోనే ఉన్నాయన్నారు. కూట్లో రాయి తెయ్యలేని వాడు, ఎట్లో రాయి తీస్తా అని రేవంత్ మాట్లాడుతున్నాడని విమర్శించారు. మాగంటి గోపీనాథ్ చేసిన సేవలకు నివాళిగా, మరొక్కసారి జూబ్లీహిల్స్‌లో గులాబీ జెండా ఎగురవేద్దామని శ్రేణులకు పిలుపునిచ్చారు. 20 నెలల కాంగ్రెస్ అసమర్థ, అవినీతి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. ఎన్నికల ముందు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, మల్లికార్జున్ ఖర్గే వంటి నేతలంతా వచ్చి తెలంగాణలోని అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారన్నారు. రేవంత్ రెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ఇప్పుడు తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. మోసగాళ్లకు, మోసగాళ్ల పార్టీ అయిన కాంగ్రెస్‌కు తెలంగాణ ప్రజలు గట్టి బుద్ధి చెప్పాలని, రానున్న ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి కర్రు కాల్చి వాత పెట్టాలన్నారు. 20 నెలల కాంగ్రెస్ మోసాన్ని చూసిన తర్వాత కూడా కాంగ్రెస్‌కు ఓటు వేస్తే, అన్ని సంక్షేమ పథకాలు ఆగిపోతాయన్నారు. ఇప్పటికే కాంగ్రెస్ గెలిచిన తర్వాత అనేక సంక్షేమ పథకాలు ఆగిపోయాయని.. మళ్లీ ఉపఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఒక్క ఓటు వేసినా, ఉన్న పథకాలన్నీ పోతాయన్నారు. కాంగ్రెస్ మోసానికి తెలంగాణ ప్రజలు అంగీకరించారని కాంగ్రెస్ పార్టీ, రేవంత్ రెడ్డి భావిస్తున్నారన్నారు. కాంగ్రెస్, బీజేపీల ఏకైక ఎజెండా తెలంగాణ రాష్ట్ర సమితిని ఓడించడమేనన్నారు. అందుకే ఈ రెండు పార్టీలు కలిసి తెలంగాణలో కుమ్మక్కు రాజకీయాలు చేస్తున్నారన్నారు. జూబ్లీ హిల్స్ నియోజకవర్గ బీఆర్ఎస్ శ్రేణులకు తాను ఒక్కటే చెబుతున్నానని.. గెలుస్తామన్న ధీమాతో నిర్లక్ష్యం వద్దని.. గెలుస్తామని ఇంట్లో ఉండకుండా ప్రతి ఒక్కరూ ఇంటింటికి తిరిగి బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలన్నారు. కొందరు ఎమ్మెల్యేలు పార్టీ మారినా మాగంటి గోపినాథ్ బీఆర్ఎస్ పార్టీని వీడలేదని.. ఉపఎన్నిక గెలిచి మాగంటి గోపీనాథ్ అంకితమివ్వాలన్నారు.

# సామాజిక న్యాయం కాంగ్రెస్‌తోనే సాధ్యం

(మొదటి తరువాయి)

లోపాలు తదితర అంశాలపై కార్యకర్తలతో, నాయకులతో మాట్లాడారు. వారి నుంచి వచ్చిన సూచనలు నోట్ చేసుకున్నారు. అనంతరం పార్టీ నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు మానాల మోహన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ.. ప్రస్తుతం దేశంలో రెండు మోడల్స్ నడుస్తున్నాయని చెప్పారు. సామాజిక న్యాయం, హక్కులు కల్పిస్తూ బాపు, పెరియర్ చూపిన బాటతో తెలంగాణ ప్రభుత్వ మోడల్ నడుస్తూ దేశానికి ఆదర్శంగా నిలిచిందని తెలిపారు. రెండోది బీహార్ మోడల్ అని, మనిషిని మనిషిగా గుర్తించకుండా బుల్డోజర్ సంస్కృతి నడుస్తుందని.. ఏది కావాలో ప్రజలు ఆలోచించుకోవాలని సూచించారు. గల్ఫ్‌కు వలస వెళ్లి అక్కడ మృతిచెందిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం.. దేశంలో ఎక్కడా అమలు జరగడం లేదని తెలిపారు. బొమ్మ మహేష్ కుమార్‌గౌడ్ మాట్లాడుతూ.. 2014 నుంచి బీజేపీ కేంద్రంలో అధికారంలో ఉంటున్నా.. మళ్లీ ఎన్నికలు వచ్చిన ప్రతిసారీ దేవుడు, మతం పేరుతోనే ఓట్లు అడుగుతున్నారని ఆరోపించారు. అవసరానికి దేవుళ్లను వాడుకోవడం కాదని.. సంక్షేమ పథకాలతో ప్రజల జీవన ప్రమాణాలు పెంచి అభివృద్ధి చేసే సత్తా ఉండాలని సూచించారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో చేసిన తీర్మానానికి మొదట బీజేపీ ఎమ్మెల్యేలు ఆమోదం తెలిపారని, కానీ బయటకు రాగానే ప్లేటు ఫిరాయించినట్టు తెలిపారు. అందులో ముస్లింలకు రిజర్వేషన్లు కల్పిస్తున్న బూచీ చూపెట్టి పేచీ చేస్తున్నారని.. బీజేపీ అధికారంలో ఉన్న గుజరాత్, మధ్యప్రదేశ్‌లో పక్కనే ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో సైతం ముస్లింలకు ఇదే విధంగా రిజర్వేషన్లు కొనసాగుతున్నట్టు చెప్పారు. తెలంగాణలో భౌగోళికంగా, సామాజికంగా చైతన్యవంతమైన ప్రజలు ఉన్నారని, ఇక్కడ బీజేపీ అధికారంలోకి రాబోదని అన్నారు. బీసీ రిజర్వేషన్‌లపై తాడోపేడో తేల్చుకునేందుకు 5వ తేదీన చలో ఢిల్లీ నిర్వహిస్తున్నారని, ట్రైన్‌లో కార్యకర్తలతో సహా తాము కూడా వెళ్తున్నట్టు తెలిపారు. బీఆర్ఎస్‌లో ప్రస్తుతం నాలుగు ముక్కలాట నడుస్తుందని కేటీఆర్, కవిత ఆస్తి తగాదాలతో కేసీఆర్ ఫాం హౌస్‌కు పరిమితం అయ్యారని.. అదును కోసం హరీశ్‌రావు ఎదురుచూస్తున్నట్టు ఆరోపించారు. 2016లో అపెక్స్ సమావేశంలో కేసీఆర్ చెప్పడంతోనే బనకచర్ల పురుడుపోసుకుందని అన్నారు. ఆ జీవోను కాంగ్రెస్ అడ్డుకొని ఆపితే.. తమ మీదనే బట్ట కాల్చి పడేసినంత పని చేస్తున్నారని విమర్శించారు. చెప్పనిది చెప్పినట్టు.. ఉన్నది లేనట్టు మార్ఫింగ్ చేస్తూ సోషల్ మీడియాలో తమపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. కార్యకర్తలకు పట్టం కట్టే సమయం ఆసన్నమైందని.. కష్టపడ్డ వారికి అవకాశాలు వస్తాయని ఓపికగా ఉండాలని సూచించారు. అనంతరం బాధిత గల్ఫ్ కుటుంబీకులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సమావేశంలో ఇన్‌చార్జి మంత్రి సీతక్క, ఎంపీ సురేశ్ షెట్కార్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్‌అలీ, ఎమ్మెల్యేలు సుదర్శన్‌రెడ్డి, భూపతిరెడ్డి, తోట లక్ష్మీకాంత్‌రావు, మాజీ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# లిల్లీపుట్ నాయకుడు నాపై విమర్శలు చేస్తున్నాడు

(మొదటి తరువాయి)

తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. 'నల్లగొండ జిల్లాలో పార్టీ ఓటమికి కారణమైన లిల్లిపుట్ నాయకుడు నా గురించి మాట్లాడుతారా? కేసీఆర్ లేకుంటే ఆ లిల్లిపుట్ ఎవరు?' అంటూ ఆయన్ను దుయ్యబట్టారు. ఆదివారం హైదరాబాద్‌లోని తన నివాసంలో నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఆమె ఈ కామెంట్లు చేశారు. ఇటీవల ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తనపై చేసిన వ్యాఖ్యలను బీఆర్ఎస్ నేతలెవ్వరూ ఖండించకపోవటంతో కవిత తీవ్ర భావోద్వేగానికి గురయ్యారనీ, ఇప్పటికే ఆ విషయం గురించి పదేపదే ఆలోచిస్తున్నారని ఆమె సన్నిహితులు చెబుతున్నారు. 'రక్త సంబంధం కంటే రాజకీయ సంబంధమే వారికి ముఖ్యమా? మల్లన్న చేసిన వ్యాఖ్యల గురించి నన్ను నేరుగా పరామర్శించేందుకు రాలేదు, అయినా ఫరవాలేదు, కనీసం ఫోన్‌లోనైనా పరామర్శించాలి కదా..?' అంటూ ఆమె కంటతడిపెట్టినట్టు తెలిసింది. తీన్మార్ మల్లన్న వ్యాఖ్యల వెనుక బీఆర్ఎస్‌లోని పెద్ద తలకాయలు, పొడుగు నేతల హస్తముందంటూ ఆమె ఒక మాజీ మంత్రిని ఉద్దేశించి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎవరెవరు మల్లన్నను కలిశారో, ఆయనతో ఏం చెప్పారో, ఎలాంటి వ్యాఖ్యలు చేయించారోననే విషయాలన్నీ తనకు తెలుసునని ఆవేదన వ్యక్తం చేశారు. కాగా మీడియా సమావేశంలో కవిత మాట్లాడుతూ%ొ% తన తండ్రి కేసీఆర్‌కు తాను రాసిన లేఖను లీకు చేసిందెవరో చెప్పాలని పార్టీ అధిష్టానాన్ని డిమాండ్ చేశారు. బీజేపీ ఎంపీ సీఎం రమేశ్ తనకు తెలుసుగానీ, గత ఆర్నెల్ల నుంచి ఆయనతో మాట్లాడలేదని ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. బీసీ రిజర్వేషన్లకు సంబంధించి సోమవారం నుంచి ఇందిరాపార్కు వద్ద తాను చేపట్టబోయే దీక్షకు రాష్ట్ర ప్రభుత్వం అడుగడుగునా ఆటంకాలు సృష్టిస్తోందని కవిత వాపోయారు. 'దీక్షకు అనుమతినిస్తే సరే లేదంటే ఇంటి నుంచే దీక్ష చేపడతా' అని హెచ్చరించారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో బీజేపీ వైఖరి 'దొంగే, దొంగా దొంగా అని అరిచినట్టుగా ఉంది అని ఎద్దేవా చేశారు. ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వానికి, సీఎం రేవంత్‌కు నిజంగా చిత్తశుద్ధి ఉంటే వెంటనే అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకుపోవాలని డిమాండ్ చేశారు. సోమవారం నుంచి మూడు రోజులపాటు (72 గంటలు) ఇందిరాపార్కు వద్ద ధర్నా నిర్వహించనున్నట్టు ఆమె తెలిపారు.

# రాష్ట్రపతి ముర్ముతో ప్రధాని మోడీ భేటీ

(మొదటి తరువాయి)

అయితే రాష్ట్రపతితో ప్రధాని భేటీకి సంబంధించిన వివరాలు తెలియాల్సివుంది. ప్రదానమంత్రి నరేంద్ర మోడీ ఆదివారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో సమావేశమయ్యారని రాష్ట్రపతి భవన్ సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేసింది. ఈ మేరకు రెండు చిత్రాలను కూడా జత చేసింది.

అమిత్ షా భేటీ కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా కూడా రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో ఆదివారం సమావేశం అయ్యారు. ప్రధాని మోడీ సమావేశమైన కొద్ది సేపటి తర్వాత అమిత్ షా రాష్ట్రపతి భవన్‌కు వెళ్లి ముర్ముతో భేటీ అయ్యారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా ఒకరి తర్వాత వెంటవెంటనే రాష్ట్రపతిని కలవడానికి కారణాలేమిటనేది తెలియరాలేదు. రాష్ట్రపతితో వీరిద్దరి సమావేశాల వివరాలను రాష్ట్రపతి భవన్ కార్యాలయమే పేర్కొనడం విశేషం. 'కేంద్ర గృహ వ్యవహారాలు, సహకార శాఖల మంత్రి అమిత్ షా రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో రాష్ట్రపతి భవన్‌లో సమావేశమయ్యారు' అని మాత్రమే రాష్ట్రపతి భవన్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొంది. అయితే పెహల్గాం ఉగ్రవాది దాడి, మణిపూర్‌లో రాష్ట్రపతి పాలన వంటి అంశాలు వీరి భేటీకి కారణాలుగా కనిపిస్తున్నాయని విశ్లేషకులు తెలిపారు.

# మన వాటాలో ఒక్క నీటి చుక్కనూ వదులుకోం

(మొదటి తరువాయి)

చేస్తున్నామని తెలిపారు. సకాలంలో సాగు నీటి సరఫరా, రుణమాఫీ, రైతు భరోసా వంటి అనేక కార్యక్రమాలు అమలు చేయడం వల్ల దేశంలోనే అత్యధికంగా వరి ఉత్పత్తి మన రైతులు సాధించారన్నారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం నిర్మాణం వల్ల నాగార్జునసాగర్ నిండదని, దీని వల్ల ఖమ్మం జిల్లా రైతాంగం నష్టపోతుందన్నారు. కృష్ణానదిపై జూరాల, కల్వకుర్తి, బీమా, నెట్టంపాడు, కోయిల్ సాగర్ వంటి ప్రాజెక్టులను గత కాంగ్రెస్ ప్రభుత్వాలు పూర్తి చేశాయని తెలిపారు. ప్రతి రోజూ 13 టీఎంసీల నీరు శ్రీశైలం ప్రాజెక్ట్ పై భాగం నుంచి రాయలసీమకు లిఫ్ట్ చేసేలా వ్యవస్థను ఆంధ్రప్రదేశ్ తీసుకునేలా చేస్తుందని, ఈ దోపిడీ ఇలాగే కొనసాగితే 30 రోజుల్లో శ్రీశైలం ఖాళీ అవుతుందని అన్నారు. రాజకీయ విమర్శలకు తావు లేకుండా బనకచర్ల ప్రాజెక్టును అందరం వ్యతిరేకించాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో జరిగిన అవినీతి బయటకు రాకుండా ప్రజల దృష్టి మరల్చేందుకు ప్రతిపక్షాలు కుట్ర చేస్తున్నాయని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఢిల్లీకి వెళ్లి సమర్థవంతంగా వాదనలు వినిపించడం వల్లే బనకచర్ల ప్రాజెక్టుకు బ్రేక్ పడిందని చెప్పారు. కమలాపురం గ్రామంలో చేపట్టిన గోదాముల నిర్మాణం వేగంగా పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అనంతరం డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పెద్దమండవ గ్రామ ఎస్సీ కాలనీలో రూ 58.50 లక్షలతో నిర్మించనున్న అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, తెలంగాణ హస్తకళల చైర్మన్ నాయుడు సత్యనారాయణ, డీసీసీబీ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కళావతి బాయి, జిల్లా మార్కెటింగ్ అధికారి ఎంఏ అబ్దుల్ ఆలీమ్, ముదిగొండ సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండ స్వామి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొమ్మినేని రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే ఏడాది మార్చికల్లా రష్యాలో హై స్పీడ్ రైల్ నెట్‌వర్క్

(మొదటి తరువాయి)

హైస్పీడ్ రైల్‌రోడ్ మార్గం మాస్కో-సెయింట్ పీటర్స్‌బర్గ్ రూట్ కానుంది. ప్రత్యేకంగా విద్యుద్దీకరించిన డబుల్ ట్రాక్ లైన్ ఇది. దీనిపై గంటకు 200 నుండి 400 కిలోమీటర్ల వేగంతో రైళ్ళు ప్రయాణించగలవు.

# నేటి నుంచి షూటింగులు బంద్ ?

(మొదటి తరువాయి)

ఓ ప్రకటన విడుదల చేసింది.ఈ కీలక నిర్ణయాల్లో భాగంగా వేతనాల పెంపు విషయంలో కో-ఆర్డినేషన్ కమిటీ చైర్మెన్‌లుగా సయ్యాద్ హుమయన్, వీరశంకర్‌ను నియమించారు. వీరు నేటి (సోమవారం) నుంచి 30 శాతం వేతనాలు పెంచి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ పెంచిన వేతనాలు ఇస్తామని ప్రొడ్యూసర్ నుంచి సంబంధిత కన్ఫర్మేషన్ లెటర్ ఇచ్చిన వారికి మాత్రమే, సంబంధిత లెటర్ ఫెడరేషన్ ద్వారా యూనియన్‌లకు తెలియజేసిన తరువాత మాత్రమే కార్మికులు విధులకు వెళ్ళాలని నిర్ణయించారు. అప్పటివరకు తెలుగు ఫిల్మ్ ఇండిస్ట్రీ ఎంప్లాయిస్ ఫెడరేషన్‌కు సంబంధించిన యూనియన్ లేదా అసోసియేషన్ సభ్యులెవరూ సినిమాలకు, వెబ్‌సిరీస్‌ల షూటింగ్‌లకు, ఫెడరేషన్ నుంచి అనుమతి లేనిదే ఎటువంటి విధులకూ హాజరు కాకూడదని నిర్ణయించారు. అలాగే ఈ నియమాలు తెలుగు సినిమా ఎక్కడ జరిగినా వర్తిస్తుందని, ఇతర భాషా చిత్రాలకు కూడా వర్తిస్తుందని ఫెడరేషన్ పేర్కొంది.గతంలో జరిగిన ఒప్పందం ప్రకారం ఫిల్మ్ ఫెడరేషన్ డిమాండ్ చేయగా, కేవలం 5 శాతం వేతనాన్ని మాత్రమే పెంచి ఇస్తామని నిర్మాతలు అనడంతో ఫెడరేషన్ పైనిర్ణయాలు తీసుకుందని అధ్యక్షులు వల్లభనేని అనిల్ కుమార్, ప్రధాన కార్యదర్శి అమ్మిరాజు కానుమిల్లి తెలిపారు.

అల్లరి నరేష్ సినిమా ఓపెనింగ్ వాయిదా

ఫెడరేషన్ తీసుకున్న తాజా నిర్ణయంతో నేడు (సోమవారం) ఉదయం ప్రారంభం కావాల్సిన హీరో అల్లరి నరేష్ సినిమా ఓపెనింగ్ వాయిదా పడింది.

తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఎమర్జెన్సీ మీటింగ్

ఫెడరేషన్ తీసుకున్న నిర్ణయంపై చర్చించేందు కు తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎమర్జెన్సీ మీటింగ్‌కి పిలుపునిచ్చింది. నేడు (సోమవారం) ఉదయం 11 గంటలకు ఫిల్మ్‌నగర్‌లోని తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఆఫీస్‌కి నిర్మాతలందరూ రావాలని తెలిపింది. ఈ మేరకు ఎమర్జెన్సీ మీటింగ్ పై ఓ ప్రకటనను విడుదల చేసింది.

# అవయవ దానాల్లో తెలంగాణ టాప్

(మొదటి తరువాయి)

వెల్లడించింది. దీంతో తెలంగాణకు నేషనల్ ఆర్గాన్ టిష్యూ ట్రాన్స్‌ప్లాంటేషన్ ఆర్గనైజేషన్ (ఎన్‌వోటీటీవో) అవార్డు ప్రకటించింది. శనివారం ఢిల్లీలో జరిగిన జాతీయ అవయవదాన దినోత్సవాల్లో కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జేపీ నడ్డా 'జీవన్‌దాన్' ప్రతినిధులకు అవార్డు ప్రదానం చేశారు. కాగా, అవయవ దానాల్లో తెలంగాణకు అవార్డు రావడంపై మంత్రి రాజనర్సింహ హర్షం వ్యక్తంచేశారు.

# నేడు రాష్ట్ర క్యాబినెట్

(మొదటి తరువాయి)

కమిటీ ప్రభుత్వం ముందు ఉంచనుంది. దానిపై చర్చించేందుకే మంత్రివర్గం ప్రత్యేకంగా సమావేశమవుతోంది. దీంతోపాటు స్థానిక సంస్థల ఎన్నికలు, బీసీ రిజర్వేషన్లపై కేంద్రంపై పోరు, కొత్త రేషన్ కార్డుల జారీ, యూరియా కొరత తదితరాంశాలపై చర్చించే అవకాశముంది. అయితే కాళేశ్వరమే ప్రధాన ఎజెండా అని ముఖ్యమంత్రి కార్యాలయ వర్గాలు తెలిపాయి.

జాతీయ దిన పత్రిక తరంగాలు RNI. TELTEL / 2022 / 83463 Tharangalu Daily News Paper

# ఆరోగ్య కేంద్రంలో ఆకస్మిక తనిఖీలు.




-పారదర్శకంగా సమాచార హక్కు చట్టాన్ని అమలు చేయాలి.
-సామాన్యుడు చేతిలో వజ్రాయుధం ఆర్టిఐ చట్టం, సమాచార హక్కుల కమిషన్, పి వి. శ్రీనివాసరావు.

**పాలేరు ఆర్సీ, 03 ఆగస్టు (తరంగాలు)**
తిరుమలాయపాలెం: మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని రాష్ట్ర మానవ హక్కుల పరిరక్షణ కమిషన్ పి.వి. శ్రీనివాసరావు ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు, డాక్టర్ కృపఉష డిప్యూటీ డిఎం & హెచ్ వో, ఇతర అధికారులతో, ప్రజలకు రోగ నిర్ధారణ పరీక్షలు జరిపి అక్కడికక్కడే వైద్యం అందించాలని సూచించారు. సిబ్బందితో డాక్టర్ చందు నాయక్ జరిగిన ఈ తనిఖీలో ఆరోగ్య



కేంద్రంలోని పరిశుభ్రత, ఔషధ నిల్వలు, రోగులకు అందుతున్న సేవలు, వైద్య సిబ్బంది హాజరు తదితర అంశాలపై సమగ్రంగా పరిశీలన నిర్వహించారు. ఈ సందర్భంగా సమాచార హక్కుల కమిషనర్ మాట్లాడుతూ, ప్రజల ఆరోగ్య హక్కు రాజ్యాంగపరమైన హక్కు. ప్రతి పౌరుడికి నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలు తమ హక్కులను తెలుసుకొని పోరాడాలి అన్నారు. అలాగే, సాధారణ పౌరుడు ప్రభుత్వ సేవలపై ప్రశ్నించే హక్కు కలిగి ఉన్నాడని, ప్రజా వ్యవస్థలపై ప్రజల నిఘా తప్పనిసరి అని స్పష్టం చేశారు. తనిఖీ అనంతరం మండల ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన కమిషనర్, మౌలిక వసతులు కల్పించాలని. రికార్డులు, ప్రజల ఫిర్యాదుల ప్రాసెసింగ్, ఖాళీ పోస్టుల భర్తీ, మందుల సరఫరా వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. ఇన్నాళ్లుగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని, ప్రజలకు సేవలందించడంలో ఆలస్యం చేయవద్దని హెచ్చరించారు. స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు కమిషనర్ పర్యటనపై హర్షం వ్యక్తం చేస్తూ, ఇలాంటి తనిఖీలు తరచుగా జరగాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొప్పుల అశోక్, న్యూ డెమోక్రసీ నాయకులు కే నాగేశ్వరరావు, మేకల చంద్రశేఖర్, దోమల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ రిజర్వేషన్లను అడ్డుకుంటే సహించం

-కేంద్ర మంత్రులు అర్థం లేని మాటలు మాట్లాడుతున్నారు
-బీసీ రిజర్వేషన్ల విషయంలో బిజెపి నాయకుల మాటల్లో స్పష్టత లేదు
-బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్




**నల్గొండ ఆర్సి,ఆగస్టు 3, తరంగాలు:**
బిజీ రిజర్వేషన్లను అడ్డుకుంటే సహించమని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. ఆదివారం పట్టణంలోని రత్న ఫంక్షన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బిజెపి నాయకులు ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. బీసీ జాబితాలో ముస్లింలను కలిపినారు అని వంకతో కేంద్ర ప్రభుత్వం రిజర్వేషన్లను అడ్డుకోవడానికి కుట్ర చేస్తుందన్నారు. రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు తమ వైఖరి మార్చుకోకపోతే వారి పర్యటనలను ఆడుకుంటామన్నారు. బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని ఆగస్టు రెండో వారంలో సడక్ బంద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. రిజర్వేషన్ల విషయంలో చర్చించడానికి బిజెపి నాయకులు రావాలని సవాల్ విసిరారు. హైదరాబాద్లోని ఎల్బీ స్టేడియంలోకి వచ్చిన కూడా ఏమీ లేదని, సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో నైనా చర్చించుకుందాం అని సవాల్ విసిరారు. అవసరమైతే హైదరాబాద్ లోని బిజెపి రాష్ట్ర కార్యాలయంలో ఆయన చర్చ పెడదామన్నారు. దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బిజీ కూడా బీసీ రిజర్వేషన్ల గురించి మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఓ సి ఐ కూడా బీసీ రిజర్వేషన్లకు మద్దతు తెలిపారని హర్షం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ కూడా బీసీ రిజర్వేషన్లకు మద్దతు తెలపడం హర్షనేమన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కాసోజు విశ్వనాథం, నేలపట్ల సత్యనారాయణ, నాయకులు చోల్లేటి రమేష్, గోపాలకృష్ణ, ఆదినారాయణ ,కేసబోయిన శంకర్ ముదిరాజ్, నల్ల మధు యాదవ్, లాలయ్య, కృష్ణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# భూమి మాకు ఇప్పించండి మహాప్రభో

-అక్రమంగా మా భూమిని ఆక్రమించి మాపై దాడులు
-మహిళని అని చూడకుండా మాపై దురుసుగా ప్రవర్తించిన స్థానిక ఎస్సై, తహసిల్దార్
-మాకు న్యాయం చేయాలని కోరితే మమ్ములను బెదిరిస్తున్నారు....

**పాలేరు ఆర్సీ,03 ఆగస్టు (తరంగాలు).**
పాలేరు నియోజకవర్గంలో ని మేకల తండా కు చెందిన , బోద హైమావతి. రాందాస్ దంపతుల ఆవేదన . అక్రమంగా మా భూమిని ఆక్రమించుకొని మాపై దాడులు చేస్తుండగా న్యాయం చేయాలని అధికారులను వేడుకుంటే అధికారులు మమ్మల్ని బెదిరిస్తున్నారని , బోద రాందాస్ బోద హైమావతి దంపతులు ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆవేదన వ్యక్తం చేశారు . తిరుమలాయపాలెం మండల పరిధిలోని మేకల తండా గ్రామ నివాసి బోడా రాందాస్ హైమా దంపతులు వృత్తి వ్యవసాయదారుడు వీరికి పాతర్లపాడు రెవిన్యూ పరిధిలో సర్వేనెంబర్ 439/3 లో వ్యవసాయ భూమి కలదు. ఇట్టి భూమిని గత 30 సంవత్సరాలుగా సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. అదే భూమిపై అదే తండాకు చెందిన బోడ హాట్య / తండ్రి మంగిత్య మా భూమి పైకి అక్రమంగా వచ్చుచుండగా మేము ఖమ్మం కోర్టులో 2022 సంవత్సరంలో దావా వేసినాము. కోర్టు మా భూమి రికార్డులు పరిశీలించి సీరియల్ నెంబర్1487/2022 ద్వారా మాకు ఇంజక్షన్ ఆర్డర్ ఇచ్చినారు. అప్పటినుండి ఆ భూమి మా స్వాధీనంలో ఉన్నది. అప్పటినుండి మాపై కక్ష పెంచుకున్న సదరు వ్యక్తి మమ్ములను ఏదో విధంగా హింస పెడుతూ ఇబ్బందులకు గురి చేస్తూ ఉన్నాడు.



అప్పటినుండి మేము పోలీసులను, మండల రెవెన్యూ తాసిల్దార్, సంప్రదించినాము అయినా మాకు ఎలాంటి న్యాయం జరగకపోగా మార్గమధ్యలో మేము ఆటోలో ఖమ్మంలో వెళుతున్న క్రమంలో వేరే గ్రామాల నుంచి కొంత మంది వ్యక్తులను తీసుకొచ్చి మాపై దాడి చేయడం జరిగింది. అదే క్రమంలో మా చేను వద్దకు జెసిబి ని తీసుకెళ్లి చేను చుట్టూ ఉన్న చెట్లను కూడా బాగు చేయడం జరిగింది. మాకు న్యాయం చేయమని పోలీస్ స్టేషన్ కు రాగా మహిళని అని కూడా చూడకుండా ఎస్సై మాతో దురుసుగా ప్రవర్తించిందని బాధితురాలు తెలపడం జరిగింది. మండల తాసిల్దారు నాకు ఫోన్ చేసి మీరు మండల్ ఆఫీస్ కి వచ్చి సెటిల్ చేసుకోకపోతే హట్యా నాయక్ నేను భూమి పట్టా చేస్తానని నన్ను ఫోన్ లో బెదిరించడం జరిగిందని బాధితురాలు చెప్పడం జరిగింది . నా భూమి నాకు రాకుండా చేస్తూ నా భూమి పైకి నన్ను వెళ్ళనీయకుండా చేస్తూ రౌడీలతో మాపై దాడి చేస్తూ మా కోర్టులో ఉన్న మాభూమిని అక్రమంగా ఆక్రమించుకొని మాపై పలుదపాలుగా దాడులుగా దాడులకు దిగుతూ మమ్ములను వేధిస్తున్నారని మాకు ఎక్కడ న్యాయం జరగకపోగా, మీడియాను ఆశ్రయించవలసి వచ్చిందని బాధితురాలు బోడ హేమవతి తమ ఆవేదనను వెలబుచ్చినారు.

## యువత స్వయం ఉపాధితో ఎదగాలి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి




**ఆగస్టు 3 తరంగాలు ప్రతినిధి.**
రంగారెడ్డి జిల్లా కల్వకుర్తి నియోజకవర్గంతలకొండపల్లి మండల కేంద్రంలో అంతారం గ్రామ కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు నాగేష్ వాళ్ళ తమ్ముడు గణేష్ తలకొండపల్లి ఎక్స్ రోడ్లో పెట్టిన నూతన శ్రీ గణేష్ వాటర్ సర్వీసింగ్ సెంటర్ ప్రారంభించిన తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి మాజీ జెడ్పిటిసి పద్మ నరసింహ ముదిరాజ్, కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ అజీమ్, డిసిసి కార్యదర్శి రవీందర్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు డిగ్రీ కృష్ణ, మాజీ సర్పంచ్ రాజేందర్ రెడ్డి, లక్ష్మన్ నాయక్ , సీనియర్ నాయకులు డేవిడ్ , రేణు రెడ్డి, అజీజ్, చిన్న హరి మోహన్ రెడ్డి , మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి ఆరిఫ్, ఎస్సీ సెల్ అధ్యక్షులు చెన్నకేశవులు, రాజేంద్ర నాయక్, బి యాదగిరి, తుమ్మ నరసింహ, గ్రామ అధ్యక్షుడు రమేష్, జూలపల్లి శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుడు వెంకటయ్య కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరి ప్రభాకర్ రెడ్డి



**ఆగస్టు 3 తరంగాలు ప్రతినిధి.**
కల్వకుర్తి నియోజకవర్గం పరిధిలోని తలకొండపల్లి మండలం పడకల్ గ్రామానికి చెందిన శివగల వెంకటయ్య హమాలీ కార్మికుడు ప్రమాదవశాత్తు గత వారం కిందపడి అతని చెయ్యి విరిగిపోయినది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న తలకొండపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డోకూరు ప్రభాకర్ రెడ్డి తనవంతుగా 5000 వేల రూపాయలు మరియు పడకల్ గ్రామ ఉమ్మడి గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జల్లెల శ్రీశైలం యాదవ్ 2000 వేలు మొత్తం 7000 రూపాయలు బాధితుని ఇంటి దగ్గరికి వెళ్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు తాజా మాజా ఎంపీటీసీ జోగు రమేష్. మాజీ వార్డు సభ్యుడు బురి గళ్ళ రమేష్. ఇందిరమ్మ కమిటీ సభ్యులు బర్ల చెన్నయ్య. జోగు రామచంద్రయ్య. ఎండి బషీర్. అలాగే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తుల్ల తిరుపతి గౌడ్. గురిగళ్ళ నరసింహ. బండగల రామస్వామి. గుమ్మడి చిన్న మల్లేష్. చెవిటి మహేష్. బండ గళ్ళ చంద్రయ్య. బండగల రమేష్. బ్యాగరినరసింహ. బ్యాగరి ఆంజనేయులు. శివగల రమేష్. నాయి కంటి రమేష్. బండగల కృష్ణ. గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు బాధిత కుటుంబం కాంగ్రెస్ పార్టీ నాయకులకు అభినందనలు తెలియజేశారు.

## స్నేహితుల దినోత్సవ సందర్భంగా కేక్ కట్ చేసిన మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్.



**కర్తాల్.ఆగస్టు 3 తరంగాలు ప్రతినిధి**
కడ్తాల మండల కేంద్రంలో స్నేహితుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని కడ్తాల్ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో డిసిసిబి డైరెక్టర్, ఆమనగల్ సింగల్ చైర్మన్ గంప వెంకటేష్ గుప్తా, బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు రామకృష్ణ, మాజీ సర్పంచ్ లక్ష్మీనరసింహారెడ్డిలతో కలిసి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కేక్ కట్ చేశారు. అనంతరం కార్యకర్తలకు కేక్ మిఠాయిలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడుతూ స్నేహమేరా జీవితం స్నేహమేరా శాశ్వతం అన్నాడు ఓ సినీ కవి.. స్నేహం కట్టే గొప్ప ఏదీ లేదన్నారు. ఆపదొస్తే నేనున్నానని భరోసా ఇచ్చేది కష్టమొస్తే నీకేమీ కాదని భుజం తట్టేది ఎవరూ లేనప్పుడు అండగా నిలిచేది స్నేహితుడని అందుకే స్నేహం చాలా గొప్పదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ రమేష్ నాయక్, మంగళపల్లి నరసింహ, పోతుగళ్ల మహేష్, సిద్ది గారి సురేష్, సిద్ది గారి వెంకటేష్, కొప్పు శ్రీకాంత్, కంబాలపల్లి శ్రీకాంత్, నాగార్జున, సిద్ది గారి వెంకటేష్, నాగరాజు, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

## కోటగుళ్లలో జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ దంపతుల పూజలు







**గణపురం ఆగస్టు 03,తరంగాలు**

కాకతీయుల కళా క్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్ళ లో శ్రావణమాసం ఆదివారం పర్వదినాన్ని పురస్కరించుకొని భూపాలపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కోడూరు నవీన్ కుమార్ సుమతి దంపతులు కుటుంబ సమేతంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా కోటగుళ్లు పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు జూలపల్లి నాగరాజు వారిని సాదరంగా ఆహ్వానించి పూజా కార్యక్రమాలు నిర్వహించారు పూజా కార్యక్రమాల అనంతరం అర్చకులు నాగరాజు వారిని శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా గోశాలలో పనిచేస్తున్న గణేష్ కు మూడు నెలల వేతనం రూ.15 వేలు నవీన్ కుమార్, సుమతి దంపతులు వేలు అందజేశారు.

## మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ సున్నం రాజయ్య వర్ధంతి సభ.....



**తరంగాలు,వెంకటాపురం :-**

మండల కేంద్రంలో చిట్టెం ఆదినారాయణ అధ్యక్షతన అమరజీవి కామ్రేడ్ సున్నం రాజయ్య 5వ వర్ధంతి సభ జరిగింది . ఈ యొక్క సభ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి గ్యానం వాసు పూలమాల వేసి అనంతరం వారు మాట్లాడుతూ ,ఏజెన్సీ ముద్దుబిడ్డ రాజయ్య అని కొనియాడారు, భద్రాచలం అసెంబ్లీ నియోజక వర్గానికి మూడు సార్లు సిపిఎం పార్టీ నుంచి ఎం ఎల్ ఏ గా పోటీచేసి విజయం సాధించి గిరిజనులు ,బడుగు బలహీన వర్గాల అభ్యుతనకు పాటుబడి వారి కష్ట,సుఖాల్లో పాలు పంచుకొని ఏజెన్సీ అభివృద్ధికి కృషిచేశారని కొనియాడారు,ఇప్పటికి రాజయ్య లేని లోటు తీయనిది అన్నారు, భవిష్యత్ లో రాజయ్య ఆశయాలను సాధించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు ,ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటి సభ్యులు కుమ్మరి శ్రీను,చారి,మండల నాయకులు, దేవమణి, మాణిక్యం,ప్రసాద్,పోశాలు,రమణయ్య,రాజేష్,తదితరులు పాల్గోన్నారు.

## సబ్ జైల్లో స్నేహితుల దినోత్సవం




**మహబూబాబాద్,ఆగస్టు 03,తరంగాలు:**

మహబూబాబాద్ సబ్ జైల్లో ఘనంగా స్నేహితుల దినోత్సవాన్ని జరుపుకున్నారు. ఆదివారం జైలర్ ఆధ్వర్యంలో జరిగిన ఈకార్యక్రమంలో జైలు సిబ్బంది ఒకరినొకరు ఆప్యాయంగా స్నేహబంధ కంకణాలు కట్టుకున్నారు. అనంతరం మిఠాయిలు తినిపించుకున్నారు. ఈసందర్భంగా జైలర్ మల్లెల శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రపంచంలో అత్యుత్తమమైన బంధం స్నేహ బంధమన్నాడు. కులమత, ప్రాంత, భాషా బేధాలకు తావివ్వని ఆత్మీయ బంధమే స్నేహమని అన్నాడు. యుగాలనాడే సాక్షాత్తూ శ్రీకృష్ణ పరమాత్ముడు, కుచేలుడు స్నేహబందం విలువ తెలిపిన విషయం మరువరాదన్నాడు. సమాజంలో అరమరికలు లేని స్నేహం మానవాళి అభ్యున్నతికి దిక్సూచి అని అన్నాడు. ఈకార్యక్రమంలో సిటిజన్ ఫోరం సభ్యులు శంతన్ రామరాజు, జైలు సిబ్బంది సదానిరంజన్, బోడ వెంకన్న, ఖలీల్, మురళి, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ మధ్యాహ్నం భోజనాన్ని అభాసుపాలు చేస్తున్న ప్రధానోపాధ్యాయుడు



- భోజనం బాగోలేదంటూ సామాజిక మాధ్యమాల్లో పోస్ట్
- ఉద్దేశ్య పూర్వకంగానే ప్రభుత్వ ప్రతిష్టను దిగజార్చేయత్నం
- ఇంటెలిజెన్స్ వర్గాలు ఆరా, ఉన్నతాధికారులకు నివేదిక..?
- ఉపాధ్యాయులే వీడియో తీయడంపై సర్వత్రా విమర్శలు..
- భోజనం అద్భుతంగా ఉంది : ఎంఈవో



**పాలేరు ఆర్సీ 03 ఆగస్టు తరంగాలు:**

ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు సన్నబియ్యంతో కూడిన నాణ్యమైన మధ్యాహ్నం భోజనాన్ని అందిస్తూ వారి అభ్యున్నతికి కృషి చేస్తున్న తెలంగాణ ప్రజా ప్రభుత్వాన్ని సాక్షాత్తూ ప్రభుత్వ ప్రధానోపాధ్యాయుడే అభాసుపాలు చేస్తున్న వైనం కూసుమంచి మండలంలో వెలుగు చూసింది. మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాలలోని మధ్యాహ్నం భోజనం వంట ఏజెన్సీ నిర్వాహకురాలు లావణ్య ఆగస్టు 1న, శుక్రవారం విద్యార్థులకు భోజనం వడ్డించింది. కొందరు విద్యార్థులు అన్నం రుచికరంగా లేదని, గుడ్డు సైతం సరిగా ఉడుకలేదని ఉపాధ్యాయులు అడుగుతుండగా చెబుతున్న వీడియోను స్వయంగా ప్రధానోపాధ్యాయుని సమక్షంలో, మరో ఉపాధ్యాయిని చిత్రీకరించి వాట్సాప్ ద్వారా బయటి వ్యక్తులకి పంపి సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేయించాడు. ఈ పోస్ట్ సామాజిక మాధ్యమాల్లో చర్చనీయాంశమైంది.


**ఉపాధ్యాయులే వీడియో చిత్రీకరించడమేలా..!?**

ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు భాస్కర్, తోటి ఉపాధ్యాయులతో కలిసి విద్యార్థులు మధ్యాహ్నం భోజనం చేస్తుండగా వారిలో కొందరిని దగ్గరకు చేర్చి ఒకరు వీడియో తీస్తూ, మరొకరు భోజనం ఎందుకు తిననంటున్నార్రా...? మంచిగా ఉడకలేదా...? సాంబారు కూడా బాగాలేదా...?మీకు నచ్చితేనే తినండి, లేదంటే పారబోయండని స్వయంగా ఉపాధ్యాయులే సూచిస్తున్నట్లుగా వీడియో చిత్రీకరించి సామాజిక మాధ్యమాలలో పోస్ట్ చేయడమేంటని బుద్ధిజీవులు ప్రశ్నిస్తున్నారు. బయటి వ్యక్తులు ఎవరైనా ఫోటో, వీడియో తీసినా వారించాల్సింది పోయి, ప్రభుత్వ నిబంధనలను అనుసరించి ఏజెన్సీ నిర్వాహకురాలు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం వడ్డిస్తుంటే సదరు ప్రధానోపాధ్యాయుడు మాత్రం ఉద్దేశ్యపూర్వకంగానే ఇందిరమ్మ ప్రభుత్వ ప్రతిష్టని దిగజార్చేలా వ్యవహరించారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. నాలుగు గోడల మధ్య చర్చించి, పరిష్కరించాల్సిన విషయాన్ని ప్రధానోపాధ్యాయుడే కావాలనే రచ్చకెక్కించినట్లుగా వీడియోలో మాట్లాడిన విధానాన్ని బట్టి ఇట్టే అవగతమవుతోంది. ఇదిలా ఉండగా ఈ వ్యవహారం పై ఇంటెలిజెన్స్ వర్గాలు అంతర్గతంగా విచారణ జరిపి, ఉన్నతాధికారులకు నివేదికను అందించినట్లు సమాచారం. ఈ విషయంపై జిల్లా కలెక్టర్ అనుదీప్ సీరియస్ గా ఉన్నట్లు తెలిసింది.

**భోజనం రుచికరంగా చాలా బాగుంది మండల విద్యాధికారి రాయల వీరస్వామి**

సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్న వీడియో పై స్పందించిన మండల విద్యాధికారి రాయల వీరస్వామి పాఠశాలను సందర్శించి గ్రామస్తులతో కలిసి మధ్యాహ్నం భోజనాన్ని ఆరగించి భోజనం రుచికరంగా ఉందని, గుడ్డు చాలా బాగుందని, భోజనం నాణ్యతలో ఎలాంటి లోపం లేదని స్థానికుల సమక్షంలో నిర్ధారించారు. కాగా భోజనం నాణ్యతతో, రుచికరంగా ఉన్నప్పటికీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా వ్యవహరించిన ప్రధానోపాధ్యాయుడి వ్యవహారంపై జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు, విద్యార్థుల తల్లితండ్రులు కోరుతున్నారు.

# వెంకటరమణ హాస్పిటల్ అనుభవం లేనిడాక్టర్ నరేష్ వైద్యంతో మరో నిండు ప్రాణం బలి






గతంలో కూడా రాచర్ల పల్లి కి చెందిన బాలిక మృతికి కారకుడైన వెంకటరమణ హాస్పిటల్ డ్యూటీ డాక్టర్ నరేష్. నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలోని వెంకటరమణ ప్రైవేటు ఆసుపత్రిలో కల్వకుర్తి పట్టణవాసి సయ్యద్ సాబీర్ 43 సంవత్సరాలు అనే వ్యక్తి ఛాతిలో నొప్పి ఉందని చెప్పడంతో కుటుంబ సభ్యులు కల్వకుర్తి పట్టణంలోని వెంకటరమణ ప్రైవేటు ఆసుపత్రికి తీసుకువెళ్లగా డ్యూటీలో ఉన్న అనుభవం లేని అర్హత లేని డాక్టర్ నరేష్ ఈసీజీ తీసి గుండె నొప్పి కాదని సాధారణమైనదేనని నిర్ధారించి మందులతో తిరిగి ఇంటికి పంపించడం జరిగింది. అనుభవం లేని డాక్టర్ నరేష్ మాటలు మాటనమ్మిన కుటుంబ సభ్యులు, సాబేర్ ను ఇంటికి తీసుకెళ్లగా అర్ధరాత్రి ఆకస్మాత్తుగా సాబెర్ కింద పడిపోవడం జరిగింది. వెంటనే వెంకటరమణ హాస్పిటల్ కి తీసుకెళ్లగా అప్పటికె మృతి చెందినట్లుగా డ్యూటీ డాక్టర్ నరేష్ నిర్ధారించారు. వైద్యుల నిర్లక్ష్యం వల్ల మృతి చెందాడు,



ఆరోగ్య పరిస్థితి ముందే చెప్పి ఉంటే మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తీసుకెళ్లి బతికించుకునే వాళ్లమని వెంకటరమణ హాస్పిటల్ లో సంజీవ్ వీరమల్ల రంజిత్ వీరమల్ల అర్హత లేని డాక్టర్ నరేష్ ను పెట్టుకొని ఎంతోమంది చావులకు కారకులవుతున్నారని వీరి నిర్లక్ష్యం వల్ల ఎవరైనా చనిపోతే రాజకీయ నాయకుల కొందరు అధికారుల అండదండలతో వారిని బెదిరించి సమస్యను సద్దుమణిగేలా చూడడం వారికి వదిలేస్తారని ఆ విధంగానే అర్హత డాక్టర్ నరేష్ నిర్లక్ష్యం కారణంగానే సాబేర్ మృతి చెందాడని వారి కుటుంబ సభ్యులు శ్రీ వెంకటరమణ హాస్పిటల్ ఎదురుగా ఆందోళన చేపట్టారు,బాధిత కుటుంబ సభ్యులు వెంకటరమణ డాక్టర్లతో వాగ్వాదానికి దిగారు. కల్వకుర్తి పట్టణంలోని కొందరు అధికారంలో పేరు మోసిన బడా నేతలు. అధికారులు బడా బాబుల కుల పెద్దల సమక్షంలో ఈ పంచాయతీ 15 లక్షల రూపాయలు కుదిరించి, ఎలాంటి కేసు గొడవలు లేకుండా ముగించేశారు. ఈ వార్త కల్వకుర్తి పట్టణంలో సంచలనం సృష్టించింది. ఈ హాస్పిటల్ లో ఇదిమొదటిసారి కాదని రికార్డు స్థాయిలో ఇప్పటికే 9 నుండి 10 సార్లు ఈ విధంగా జరిగిందని అర్హత లేని డాక్టర్లు రాని వైద్యంతో ప్రజల ప్రాణాలు తీస్తున్నారని ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ ఇట్టి విషయంపై దృష్టిసారించి శ్రీ వెంకటరమణ హాస్పిటల్ పై చర్యలు తీసుకునే విధంగా ఉన్నత అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కల్వకుర్తి నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.

# శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న

### తెలంగాణా జైళ్ళ శాఖ డైరెక్టర్ జనరల్ సౌమ్యా మిశ్రా

**వరంగల్ ప్రతినిధి, ఆగస్టు 03,తరంగాలు :**

శ్రీ భద్రకాళి అమ్మవారిని తెలంగాణా జైళ్ళ శాఖ డైరెక్టర్ జనరల్ సౌమ్యా మిశ్రా ఆదివారం దర్శించుకుని,ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు కార్యనిర్వహణాధికారి,సహాయ కమీషనర్ రామల సునీత తెలిపారు.వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని తెలంగాణా జైళ్ళ శాఖ డైరెక్టర్ జనరల్ సౌమ్యా మిశ్రా



సందర్శించారు.ఆలయానికి విచ్చేసిన సౌమ్యామిశ్రా కి అర్చకులు భద్రకాళి శేషు, ఆలయ అధికారులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమ్మవారి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం



ఆలయ మహామండపంలో మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో సౌమ్యామిశ్రా వెంట శుభం ప్రకాష్, ఐ.పి. ఎస్ పోలీసు అధికారులు ఉన్నారు.

# ఘనంగా అమరుల స్ఫూర్తితో హక్కులకై ఉద్యమిస్తాం




**-కల్లుగీత కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యామగాని వెంకన్న.**

**మరిపెడ ఆగస్టు 3 తరంగాలు**

మహబూబాద్ జిల్లా మరిపెడ మండలంలోని గుండెపుడి గ్రామంలో అమరుల యాదిలో గీతన్నల సామాజిక చైతన్య యాత్ర ను ప్రారంభించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కల్లుగీత కార్మికులను సంఘటితం చేసేందుకు 1957 లోనే సంఘం ఏర్పాటు చేసుకున్నామన్నారు. కామ్రేడ్ ధర్మ బిక్షం, తొట్ల మల్సూర్ , బైరు మల్లయ్య, దేశిని చిన్న మల్లయ్య తదితర నాయకుల నాయకత్వంలో సొసైటీ, టిఎఫ్ టీల ఏర్పాటు , చెట్టుపై గీత కార్మికునికె హక్కు. ఎక్స్‌గ్రేషియా, పెన్షన్ తదితర సాధించుకోవడం జరిగిందన్నారు. నేడు కల్లుగీత వృత్తి పై లక్షలాదిమంది ఆధారపడి జీవిస్తుంటే కార్పొరేట్ సంస్థలు, పెట్టుబడుదారులు తమ లాభాల కోసం లిక్కర్, థమ్స్ అప్ కోకో కోలా లాంటి శీతల పానీయాలు విపరీతంగా తీసుకురావడం వల్ల వృత్తి దెబ్బతింటుందన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తమ ఖజానా నింపుకోవడానికి వీరికే ప్రోత్సాహం కల్పిస్తున్నారని ఫలితంగా గీత కార్మికులు ఉపాధి కోల్పోయి రోజు కూలీలుగా మారిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రకృతి సంపద ఒక కోటి తాటి ఈత చెట్లు ఉన్నాయి. కల్లు తో పాటు నీరా మరియు తాటి ఈత ఉత్పత్తులు తయారుచేసి ఉపాధి కల్పించవచ్చు అన్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలు పెన్షన్ 4 వేలకు, ఎక్స్ గ్రేషియా 10 లక్షల కు పెంపు, సొసైటీ కి 5 ఎకరాల భూమి, నీరా తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమ అభివృద్ధి, ట్యాంక్ బండ్ పై పాపన్న విగ్రహం ఏర్పాటు, జనగామ జిల్లాకు పాపన్న పేరు పెడతామని ఇచ్చిన తదితర హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.మండల కార్యదర్శి ఈరగాని శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రమాదాల నివారణకు వృత్తి చేసే గీత కార్మికులందరికీ సేఫ్టీ కిట్టు ఇవ్వాలని, పెండింగ్ ఎక్స్ గ్రేషియా డబ్బులు 12 కోట్ల 94 లక్షల రూపాయలు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు, నీరా మరియు తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమ ప్రారంభించాలని అన్నారు.

గీత కార్మికుల హక్కులకై పోరాడి అమరులైన వారందరినీ యాది చేసుకుంటూ అమరజీవి బొలగాని పుల్లయ్య వర్ధంతి న ప్రారంభమైన ఈ యాత్ర సర్దార్ సర్వాయి పాపన్న జయంతి రోజు ముగుస్తుందని గీత కార్మికులు, శ్రేయోభిలాషులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. లికల్లు గీత కార్మిక సంఘం మహబూబాబాద్ ప్రాంతనికి చెందిన బోలగాని పుల్లయ్య, పెరుమాండ్ల జగన్నాథం, గండే ఐలయ్య, చలమల వీరస్వామి, అదెలా రాఘవులు, మందా రాములు మరియు గుండెపూడి గ్రామంలో చనిపోయిన గీత కార్మికులందరికీ నివాళు లర్పించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మొగుళ్ల యాకయ్య , గుండెపుడి కమిటీ సభ్యులు బోడపట్ల రవి, రేఖ శ్రీనివాస్, రేఖ వెంకన్న,గుండగాని మధుసూదన్, సోమ గాని శ్రీనివాస్, బోడ పట్ల రాజశేఖర్, కందాల రమేష్, రేఖ ప్రవీణ్, గుండ గాని రంగనాథ్ , రేఖ ఉప్పలయ్య, బోడపట్ల నరేష్ భయ పాపారావు, నాయకులు కల్లుగీత కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా నాల్గవ మహాసభ విజయవంతం




**వెనుకబడిన నారాయణఖేడ్ నియోజకవర్గానికి పరిశ్రమలు ఏర్పాటు చేయాలి**

**కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**

**ఆగస్టు 3 తరంగాలు,నారాయణఖేడ్**

నారాయణఖేడ్ పట్టణంలోని కింగ్స్ ప్యాలెస్ ఫంక్షన్ హాల్ లో ఆదివారం నిర్వహించిన సిపిఐ జిల్లా మహాసభ జిల్లా కార్యదర్శి సయ్యద్ జలాలుద్దీన్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు హాజరయ్యారు. రాష్ట్ర జాతీయ మహాసభలు మూడేళ్లకోసారి జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగా నాలుగవ జిల్లా మహాసభలు నిర్వహిస్తున్నామన్నారు. భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ అవసరాన్ని ప్రజలు గుర్తిస్తున్నారని తెలిపారు. భారత కమ్యూనిస్టు పార్టీ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తయినప్పటికీ ప్రజలు పార్టీని మరవడం లేదని తెలిపారు. ప్రజా ఉద్యమాలు కమ్యూనిస్టు పార్టీతోనే కొనసాగుతాయని తెలిపారు. కార్మికుల పక్షాన, పేదవారి పక్షాన పోరాడే జెండా కమ్యూనిస్టు పార్టీ దేనిని తెలిపారు. కమ్యూనిస్టు పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. సంగారెడ్డి జిల్లాలో పార్టీని బలోపేతం చేసేందుకు ప్రజా సమస్యలను తెలుసుకోవడం జరుగుతుందన్నారు. సంగారెడ్డి జిల్లాలో తాగు సాగునీటికి పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. నారాయణఖేడ్ ప్రాంత అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగం రూపుమాపేందుకు ఫ్యాక్టరీలు పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. సాగుకు ఉపయోగపడేలా ప్రాజెక్టు కట్టి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. బీసీ రిజర్వేషన్లను ఆమోదం తెలిపేలా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రపతికి నివేదిక పంపడం జరిగిందన్నారు. దాన్ని రాష్ట్రపతి ఆమోదం చేయాల్సి ఉందని తెలిపారు. దీనికి బిజెపి స్వార్థం కోసం అడ్డుపడుతుందని విమర్శించారు. కాలేశ్వరం ప్రాజెక్టు లో తప్పు చేసిన ఎంతటి పెద్దవారినైనా, వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇన్చార్జి ఈటి నరసింహ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మంద పవన్, రాష్ట్ర సభ్యులు ప్రకాష్ రావు జిల్లా సహాయ కార్యదర్శి ఆనంద్, కార్యవర్గ రెహమాన్, తాజోద్దీన్, దత్తు రెడ్డి మెహబూబ్ ఖాన్, రుబీనా కౌన్సిల్ సభ్యులు చిరంజీవి పుప్పాల అశోక్, సిహెచ్ అశోక్, ఇసాక్, లింగం, సతీష్, ప్రేమ్ కుమార్ నియోజకవర్గ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం వజ్రాయుధం

**ఆర్మూర్,ఆగస్టు 3 తరంగాలు**

ఆర్మూర్ పట్టణంలోని ప్రభుత్వ బాలికల వసతి గృహంలో ఆదివారం సమాచార హక్కు చట్టంపై విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం సమాచార హక్కు జిల్లా కన్వీనర్ న్యాయవాది గట్టడి ఆనంద్ మాట్లాడుతూ.. విద్యార్థినీలు విద్యార్థి దశ నుండి ప్రశ్నించే తత్వం అలవర్చుకోవాలని చెప్పారు. గ్రామపంచాయతీ మొదలుకొని పార్లమెంట్ వరకు అన్ని ప్రభుత్వ కార్యాలయంలో తమకు కావాల్సిన సమాచారం ఈ చట్టం ద్వారా తెలుసుకోవచ్చు అని చెప్పారు.ఈ చట్టం వజ్రాయుధం రామబాణం లాంటిదని చెప్పారు. దేశవ్యాప్తంగా పట్టి పీడిస్తున్న అవినీతి అంతం చేసినందుకు చట్టం ఎంతో దోహద పడుతుందని అన్నారు.అన్ని ప్రభుత్వ కార్యాలయం నుండి దరఖాస్తు




చేసుకున్న 30 రోజుల్లో ఆ శాఖ నుండి సమాచారం అందకపోతే పై అధికారికి అప్పిలు చేసుకోవచ్చని తెలిపారు. సమాచారం అసంతృప్తి, తప్పుడు సమాచారం ఇచ్చిన అధికారికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేయాలన్నారు. సమాచారం దరఖాస్తునికి తప్పుడు సమాచారం ఇచ్చిన అసంపూర్తి సమాచారం ఇచ్చిన అధికారికి దినసరి 250 చొప్పున 25 వేల రూపాయలకు మించకుండా తగిన రుసుమును ప్రభుత్వం ద్వారా రాబట్టుకునే అవకాశం ఉంది అని చెప్పారు.అలాగే సాధించిన విజయాలు వివరంగా తెలిపారు.జీవించే హక్కు భంగం కలిగిన సందర్భాల్లో 48 గంటల్లో సమాచారం ఇవ్వాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సమాచార హక్కు జిల్లా కన్వీనర్ న్యాయవాది గటడి ఆనంద్,వార్డెన్ షబానా బేగం , విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటిని కలిసిన

**జనగామ జిల్లా ఆర్టిఐ మెంబర్ చిలువేరు అభి గౌడ్**



**జనగామ ప్రతినిధి, ఆగస్టు 03, తరంగాలు:**

ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని జనగామ జిల్లా ఆర్టిఏ మెంబర్ చిలువేరు అభి గౌడ్ హైదరాబాద్ లోని మినిస్టర్ క్వార్టర్స్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం మంత్రికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



**కురవి ఆగస్టు 3 తరంగాలు**

కురవి మండలంలోని బాలు తండా- హరిదాస్ తండాలో గుగులోత్ సామా నాయక్-అమ్మి దంపతుల కనిష్ట పుత్రుడు సేనా ధిపతి - అఖిల వివాహ మహొూత్సవం ఆహ్వానం మేరకు ఆదివారం మహబూబాద్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు గొల్లపల్లి రజనీకాంత్ హాజరై నూతన వధూ వరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొర్ని అనిల్, బాలాజీ, లాల్ సింగ్, బాబురావు తదితరులు పాల్గొన్నారు

# జల్లేపల్లిలో ఘనంగా ముత్యాలమ్మ బోనాల పండుగ.



**పాలేరు ఆర్సీ 03 ఆగస్టు (తరంగాలు ).**

తిరుమలాయపాలెం మండల పరిధిలో జల్లేపల్లి గ్రామంలో ఆదివారం ముత్యాలమ్మ బోనాల పండగ ఘనంగా నిర్వహించినారు ఈ కార్యక్రమంలో గ్రామంలో బంధుమిత్రులు ఆడపడుచులు, తీరొక్క వస్త్రాలంకరణలు, చేసుకొని ముత్యాలమ్మ బోనాలు ఎత్తుకొని అమ్మవారికి చెల్లించే ఏటపోతులను ముందు నడుపుకుంటూ, డప్పుల మోతలతో ఆడపడుచుల ఆటపాటలతో ఘనంగా అమ్మవారి బోనాలు చెల్లించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు భాష బోయిన వీరన్న, పోట్ల కిరణ్కుమార్, బాబు,గాదరి మస్తాన్, వెంకన్న, శ్రీను, రామకృష్ణ, వీరస్వామి నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# పుట్టిన రోజు వేడుకలో మాజీ ఎమ్మెల్యే తీగల


**మహేశ్వరం,03 ఆగస్టు (తరంగాలు ).**

మహేశ్వరం మండలంలోని కాకి ఈశ్వర్ ముదిరాజ్ ఫంక్షన్ హాల్ లో జరిగిన బీసీ ఉద్యమ నాయకుడు, రాష్ట్ర పద్మశాలి సంఘం వైస్ చైర్మన్ కర్నాటి మనోహర్ నేత మనుమరాలు మొదటి పుట్టినరోజు వేడుకలలో మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి పాల్గొని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్ పర్సన్ తీగల అనిత హరినాథ్ రెడ్డి, నాయకులు వత్తుల రఘుపతి, వట్టెల మల్లేష్ యాదవ్, కంది రమేష్, బురమోని నరసింహా యాదవ్, రాఘవేందర్ రెడ్డి, దీప్ లాల్, చంద్రశేఖర్ రెడ్డి, యువ నాయకుడు కర్నాటి చంద్రకాంత్ నేత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# 'బెంగాలీని బంగ్లాదేశ్ భాష' అంటారా?..

ఢిల్లీ పోలీసులపై మమత ఫైర్..!




**హైదరాబాద్ – ఆగస్టు -03 తరంగాలు**
పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ అధినేత్రి మమతా బెనర్జీ ఢిల్లీ పోలీసులపై ఫైరయ్యారు. తమ రాష్ట్ర భాష అయిన బెంగాలీ ని బంగ్లాదేశ్ భాష అంటూ పోలీసులు పేర్కొనడంపై ఆమె మండిపడ్డారు. లోది కల్నల్ పోలీస్ స్టేషన్ సిబ్బంది రాసిన లేఖను చూపిస్తూ మమతా ఘాటు వ్యాఖ్యలు చేశారు. అయితే.. భారతీయ జనతా పార్టీ మాత్రం ఆమె వ్యాఖ్యలను తోసి పుచ్చింది. బంగ్లాదేశ్ భాషలో ఉన్న కొన్ని డాక్యుమెంట్లను అనువాదం చేసే క్రమంలో బెంగాలీ అని పొరపాటున రాశారు. ఈ విషయాన్ని సీరియస్‌గా తీసుకున్న మమతా ఢిల్లీ పోలీసులపై గరమైంది. ఆ లేఖ ప్రతిని సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన ఆమె.. రాజ్యంగం అనుమతించని భాషతో బెంగాలీని, బెంగాలీలను అవమానించారని కేంద్రాన్ని ఆమె దుయ్యబట్టింది. ఆ లేఖను బంగా భవన్‌కు పోలీసులు రాశారు. సరైన ఆధారాలు లేకుండా భారత్‌లో నివసిస్తున్న ఎనిమిదిమంది అనుమానిత బంగ్లాదేశీయుల గురించి ఆ లేఖలో పోలీసులు పేర్కొన్నారు.అయితే.. బెంగాలీ స్థానంలో బంగ్లాదేశ్ లాంగ్వేజెస్ అని రాశారు. ఈ విషయాన్ని మమత కావాలనే పెద్దది చేస్తున్నారని బీజేపీ అంటోంది. భాష పేరుతో ప్రజల మధ్యే విద్వేషాలు రెచ్చగొట్టాలని మమతా బెనర్జీ చూస్తున్నారని ఆ పార్టీత నేతలు కౌంటర్ ఇచ్చారు.

# ఇజ్రాయిల్ దాష్టీకంపై సిడ్నీలో నిరసనాగ్రహం



**సిడ్నీ- – ఆగస్టు -03 తరంగాలు**
గాజాలో ఇజ్రాయిల్ యుద్ధోన్మాదంతో సాగిస్తున్న అమానవీయ దాడుల పట్ల ప్రపంచ వ్యాప్తంగా నిరసనాగ్రహం పెల్లుబుకుతోంది. సిడ్నీలో ఆదివారం జరిగిన నిరసన ప్రదర్శనకు లక్షలాది మంది తరలివచ్చారు. వికీలీక్స్ సంస్థ వ్యవస్థాపకులు జులియన్ అస్సాంజే తదితరులు ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు.

# చైనా, రష్యాలు 'జాయింట్ సీ 2025' విన్యాసాలు




**హైదరాబాద్ – ఆగస్టు -03 తరంగాలు**
జపాన్ సముద్రంలో చైనా, రష్యాలు ఉమ్మడి నావికా విన్యాసాలను ప్రారంభించాయి. 'జాయింట్ సీ -2025' విన్యాసాలు రష్యాలోని వ్లాడివోస్టాక్ ఓడరేవు సమీపంలోని జలాల్లో ప్రారంభమై మూడు రోజుల పాటు కొనసాగుతాయని చైనా రక్షణ మంత్రిత్వ శాఖ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపింది. ఇరువైపులా జలాంతర్గామి రక్షణ, ఉమ్మడి జలాంతర్గామి వ్యతిరేక, వైమానిక రక్షణ మరియు క్షిపణి వ్యతిరేక కార్యకలాపాలు కొనసాగుతాయని పేర్కొంది. గైడెడ్ మిసైల్ డిస్ట్రాయర్స్ మరియు ఉరుంకితో సహా నాలుగు చైనా నౌకలు రష్యన్ నౌకలతో పాటు ఈ విన్యాసాల్లో పాల్గొంటున్నాయని మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ విన్యాసాలు రెండు దేశాల సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నాయని పేర్కొంది. ఈ విన్యాసాల అనంతరం, రెండు దేశాలు పసిఫిక్ సంబంధిత జలాల్లో నావికా గస్తీని నిర్వహిస్తాయని తెలిపింది.చైనా-రష్యాల మధ్య జాయింట్ సీ విన్యాసాలు 2021లో ప్రారంభమయ్యాయి. గతేడాది ఈ విన్యాసాలు చైనా దక్షిణ తీరం వెంబడి జరిగాయి. ఆర్థిక రాజకీయ సంబంధాలతో పాటు, రష్యా బీజింగ్‌లు ఇటీవలి సంవత్సరాలలో తమ సైనిక సహకారాన్ని మరింత బలోపేతం చేసుకున్నాయి.

# మిజోరంలో రూ.350 కోట్ల విలువైన డ్రగ్స్ పట్టివేత

**ఐజ్వాల్ – ఆగస్టు -03 తరంగాలు**
మిజోరం పోలీసులు రూ.350 కోట్ల విలువైన మాదక ద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నారు. పోలీసులు ఆదివారం తెలిపిన వివరాల ప్రకారం, విశ్వసనీయ సమాచారం మేరకు ఈ నెల 1న ఐజ్వాల్ సమీపంలో తనిఖీలు నిర్వహించారు. ఓ పికప్ వ్యాన్‌లోని 128 సోప్ కేసుల్లో మాదక ద్రవ్యాలను దాచిపెట్టినట్లు గుర్తించారు.20 కేజీల క్రిస్టల్ మిథాంపటమైన్, 1.6 కేజీల హెరాయిన్‌ను స్వాధీనం చేసుకున్నారు. వ్యాన్ డ్రైవర్ బీ లాల్‌థఝువాలా (45)ను అరెస్ట్ చేశారు. నార్కొటిక్ డ్రగ్స్ అండ్ సైకోట్రోఫిక్ సబ్‌స్టాన్సెస్ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నారు.

# రష్యాలో వరుస భూకంపాలు



**కురిల్ – ఆగస్టు -03 తరంగాలు**
రష్యాలో వరుస భూకంపాలు ప్రజలను వణికిస్తున్నాయి. తాజాగా కురిల్ దీవులలో ఆదివారం మరోసారి భూమి కంపించింది. రిక్టర్ స్కేల్‌పై 7.0 తీవ్రతతో వచ్చిన భూకంపం కారణంగా సునామీ హెచ్చరికలు జారీ చేశారు. భూకంపం ధాటికి పలు నగరాల్లోని భవనాలు, ఇళ్లు తీవ్రంగా కంపించాయి. ప్రజలు భయంతో పరుగులు తీశారు.అయితే భూకంపం కారణంగా ఎలాంటి మరణాలు సంభవించినట్టు గానీ, ఆస్తి నష్టం జరిగినట్టు కానీ సమాచారం లేదని రష్యా అత్యవసర పరిస్థితుల శాఖ తెలిపింది. కమ్చట్కా ద్వీపకల్పంలో ఉన్న క్రాషెన్నినికోవ్ అగ్నిపర్వతం 600 ఏండ్ల తర్వాత శనివారం అర్ధరాత్రి తొలిసారిగా బద్దలైంది. ఈ అగ్నిపర్వతం 6 వేల మీటర్ల ఎత్తుకు బూడిదను గాలిలోకి విడుదల చేసింది. దీంతో ఆరెంజ్ హెచ్చరికను జారీ చేశారు.

# తేజసికి రెండు ఓటర్ కార్డులు?

బీజేపీ ఆరోపణ -వివరణకు ఈసీ నోటీసులు


**పాట్నా, – ఆగస్టు -03 తరంగాలు** ఓటర్ల జాబితా నుంచి తన పేరు తొలగించారన్న ఆరోపణలను నిరూపించుకోవాలని ఎన్నికల సంఘం (ఈసీ) ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్‌ను కోరింది. శనివారం మీడియా సమావేశంలో ఆయన పేర్కొన్న తన ఎపిక్ కార్డు నంబర్ ఆధారంగా దీనిపై వివరణ ఇవ్వాలని అడిగింది. తేజస్వి యాదవ్ తన వద్ద రెండు ఓటర్ కార్డులు ఉంచుకొని నేరానికి పాల్పడ్డారని బీజేపీ ఆదివారం ఆరోపించిన తర్వాత ఈసీ ఈ చర్యలు తీసుకొంది. తేజస్వి పేర్కొన్న ఎపిక్ కార్డు నంబర్ అధికారికంగా జారీ చేయలేదని తెలిపింది. ఈ నేపథ్యంలో ఆ ఒరిజినల్ కార్డును, దాని వివరాలను తమకు సమర్పించాలని కోరింది.

# ఏఐ సొంత భాష సృష్టించుకోవచ్చు!



**న్యూఢిల్లీ, – ఆగస్టు -03 తరంగాలు**
త్వరలో కృత్రిమ మేధ (ఏఐ) తన సొంత భాషను తయారుచేసుకుంటుందని, ఏఐని సృష్టించిన మానవులు సైతం ఆ భాషను అర్థం చేసుకోలేరని ఏఐ పితామహుడు, నోబెల్ బహుమతి గ్రహీత, ప్రముఖ శాస్త్రవేత్త జెఫ్రీ హింటన్ హెచ్చరించారు. ప్రస్తుతం ఇంగ్లిష్‌లో వ్యక్తీకరించే ఆలోచనల సమాహారంగా పనిచేస్తున్న ఏఐ వ్యవస్థలను మనం అర్థం చేసుకోగలుగుతున్నామని ఒన్ డెసిషన్ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ ఆయన తెలిపారు. అయితే తమలో తాము మాట్లాడుకునేందుకు అవి తమ సొంత భాషను తయారుచేసుకుంటే పరిస్థితి మరింత భయానకంగా మారుతుందని ఆయన వివరించారు.ప్రమాదకరమైన ఆలోచనలను సృష్టించగల సామర్థ్యం తమకు ఉందని మిషన్లు ఇప్పటికే నిరూపించాయని, మనం అర్థం చేసుకోగల భాషలోనే వాటి ఆలోచనలు ఉంటాయని మనం విశ్వసించలేమని హింటన్ అభిప్రాయపడ్డారు. 2024లో భౌతిక శాస్త్రంలో నోబెల్ గెలుచుకున్న హింటన్, తన కెరీర్ ముగింపు దశ వరకు ఏఐ వ్యవస్థల ప్రమాదాన్ని పసిగట్టలేకపోయాయని, అనర్థాలను ముందుగానే కనిపెట్టి ఉంటే బాగుండేదని ఆయన పేర్కొన్నారు.

# చంద్రుడి మట్టి నుంచి నీరు



**బీజింగ్ – ఆగస్టు -03 తరంగాలు**
అంతరిక్ష పరిశోధనల తీరును మార్చే సాంకేతిక పరిజ్ఞానాన్ని చైనా శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. ఈ టెక్నాలజీని వినియోగించి చంద్రుని మట్టి నుంచి నీటిని సంగ్రహించి, దానితో ఆక్సిజన్, ఇంధనానికి అవసరమైన రసాయనాలను ఉత్పత్తి చేయవచ్చు. దీంతో జీవించడానికి ముఖ్యమైన వనరులను భూమి నుంచి చంద్రునిపైకి రవాణా చేయవలసిన అవసరం తగ్గిపోతుంది. వ్యోమగాముల కోసం చిన్న పరిమాణంలో ఉన్న, వారిని బ్రతికించేందుకు అవసరమైన శరీర బాహ్య సదుపాయాలు కలిగిన వ్యవస్థల తయారీకి చంద్రునిలోని వనరులను ఏ విధంగా ఉపయోగించుకోవచ్చునో ఈ పరిశోధన వెల్లడించింది.చంద్రునిపైకి మానవుడు వెళ్లడానికి సవాలుగా మారిన పరిస్థితులను ఈ కొత్త టెక్నాలజీ పరిష్కరించవచ్చు. చైనీస్ యూనివర్సిటీ ఆఫ్ హాంకాంగ్ పరిశోధకుడు లూ వాంగ్ మాట్లాడుతూ, వ్యోమగాములు శ్వాస ద్వారా విడుదల చేసే కార్బన్‌డయాక్సైడ్‌ను ఆక్సిజన్, ఫ్యూయల్ ప్రీకర్సర్స్‌గా మార్చేందుకు కాంతిని ఉపయోగించే ప్రక్రియతో చంద్రుని మట్టి నుంచి నీటిని సంగ్రహించడాన్ని అనుసంధానం చేయడమే గొప్ప విజయమని తెలిపారు. ఈ మొత్తం ప్రక్రియ ఏక కాలంలో జరుగుతుందన్నారు. ఈ విధానం వల్ల ఇంధన వినియోగ సమర్థత పెరుగుతుందని, లూనార్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంక్లిష్టత తగ్గుతుందని తెలిపారు.ప్రస్తుతం ఒక గ్యాలన్ నీటిని చంద్రునిపైకి తీసుకెళ్లడానికి సుమారు రూ.69 లక్షలు ఖర్చవుతున్నది. చంద్రునిపై పరిశోధనలకు ఇదే పెద్ద అడ్డంకిగా ఉంది. చైనాకు చెందిన చాంగ్ ఈ-5 మిషన్ నుంచి వచ్చిన చంద్రుని మట్టిని విశ్లేషించినపుడు, నీటితో కూడిన ఖనిజాలు ఉన్నట్లు రుజువైంది. దీంతో భవిష్యత్తులో పరిశోధకులు ఈ వనరులను వినియోగించగలుగుతారనే ఆశాభావం వ్యక్తమవుతున్నది. గతంలో చంద్రునిపై నీటిని సంగ్రహించే పద్ధతులు అత్యంత సంక్లిష్టంగా, అత్యధిక ఇంధనం అవసరమయ్యేవిగా ఉండేవి. కార్బన్‌డయాక్సైడ్‌ను ఇంధనంగా రీసైకిల్ చేయడంలో ఆ పద్ధతులు విఫలమయ్యాయి.

# ధర్మస్థల అసహజ మరణాల రికార్డులు ధ్వంసం


ధర్మస్థల సామూహిక ఖననాల కేసులో షాకింగ్ విషయం
సమాచార హక్కు ప్రశ్నకు బెల్తాంగడీ పోలీసుల జవాబు



**బెంగళూరు, – ఆగస్టు -03 తరంగాలు**
ధర్మస్థల సామూహిక ఖననాల కేసులో తాజాగా వెలుగులోకి వచ్చిన సంచలన విషయాలు ప్రజలలో తీవ్ర ఆగ్రహాన్ని రగిలిస్తున్నాయి. 2000 నుంచి 2015 మధ్య నమోదైన అసహజ మరణాల రిజిస్టర్(యూడీఆర్)లోని అన్ని వివరాలను ధ్వంసం చేసినట్లు సమాచార హక్కు చట్టం(ఆర్‌టీఐ) కింద కోరిన సమాచారానికి బెల్తాంగడీ పోలీసులు ఇచ్చిన జవాబుతో ధర్మస్థల మిస్టరీ మరణాలపై ప్రజలలో అనుమానాలు మరింత బలపడ్డాయి. ఆ 15 ఏండ్ల సమయంలోనే పెద్ద సంఖ్యలో అనుమానాస్పద మరణాలు, వ్యక్తుల అదృశ్యాలకు సంబంధించిన ఆరోపణలు వెల్లువెత్తాయి. ఓ బాలిక మృతదేహాన్ని చట్టవిరుద్ధంగా పూడ్చిపెట్టడాన్ని తాను కళ్లారా చూశానని ఆర్‌టీఐ కార్యకర్త జయంత్ ప్రత్యేక దర్యాప్తు బృందానికి (సిట్) ఫిర్యాదు చేశారు.చట్ట నిబంధనల ఉల్లంఘన జరిగిందని, ఆ బాలిక ఖననం సమయంలో చాలామంది అధికారులు అక్కడ ఉన్నారని కూడా జయంత్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ ఫిర్యాదుపై సిట్ త్వరలోనే ఎఫ్ఐఆర్ నమోదు చేసి బాలికను పూడ్చిపెట్టినట్లు ఆరోపిస్తున్న ప్రదేశంలో తవ్వకాలు జరిపే అవకాశం ఉంది. పోలీసుల వ్యవహారశైలిపై ఎంతోకాలంగా ఆర్‌టీఐ ద్వారా పోరాటం సాగిస్తున్న జయంత్ అదృశ్యమైన వ్యక్తుల వివరాలు, ఫొటోలు ఇవ్వాలని గతంలోనే బెల్తాంగడీ పోలీసు స్టేషన్‌ను తాను ఆర్‌టీఐ ద్వారా కోరినట్లు తెలిపారు.అన్ని వివరాలు, పోస్టుమార్టమ్ నివేదికలు, వాల్ పోస్టర్లు, గుర్తుతెలియని మృతదేహాలను వెతికేందుకు తీసుకున్న ఫొటోలు అన్నిటినీ సాధారణ పరిపాలనా ఉత్తర్వుల కింద ధ్వంసం చేశాము అని బెల్తాంగడీ పోలీసు స్టేషన్ అధికారులు సమాధానమిచ్చినట్లు జయంత్ తెలిపారు. ఈ జవాబు తనను దిగ్భ్రాంతికి గురిచేసిందని ఆయన చెప్పారు. ఆగస్టు 2(శనివారం)న తాను సిట్‌కు ఫిర్యాదు చేశానని, తాను స్వయంగా చూసిన ఓ ఘటనపై తాను ఫిర్యాదు చేశానని జయంత్ తెలిపారు. ఆ సమయంలో అక్కడ హాజరైన వ్యక్తుల పేర్లన్నిటినీ తాను పేర్కొన్నానని ఆయన చెప్పారు.

# నా సమాధి నేనే తవ్వుకుంటున్నా!

హమాస్ చేతిలోని ఇజ్రాయెల్ బందీ తీవ్ర ఆవేదన



**జెరూసలేం – ఆగస్టు -03 తరంగాలు**
తాను మరణం అంచున ఉన్నానని, బతికే అవకాశం లేక తన సమాధి తానే తవ్వుకుంటున్నానని చిక్కి శల్యమై ఉన్న 24 ఏండ్ల ఇజ్రాయెల్ బందీ ఒకరు మాట్లాడే ఓపిక లేక తీవ్ర ఆవేదనతో చెబుతున్న వీడియో వైరల్‌గా మారింది. తమ వద్ద బందీగా ఉన్న ఇజ్రాయెల్ పౌరుడి వీడియోను పాలస్తీనాలోని హమాస్ సంస్థ షేర్ చేసింది.ఈ వీడియోలో పార పట్టుకుని ఉన్న 24 ఏండ్ల ఎవ్యాతార్ డేవిడ్ అండర్ గ్రౌండ్ సొరంగంలో నిల్చుని ఉన్నాడు. 'నా గమ్యం సమాధి వైపే.. అందుకే నా సమాధిని నేనే తవ్వుకుంటున్నా.. ఇక్కడే నే సమాధి అవుతా. ఈ బంధనాల నుంచి తప్పించుకుని నా కుటుంబంతో నిద్రపోయే సమయం చాలా తక్కువ ఉంది' అంటూ డేవిడ్ వ్యక్తం చేసిన ఆవేదన చూపరులను కంటతడి పెట్టిస్తున్నది.

# బిజినెస్

## సింగిల్ ఛార్జింగ్‌తో 142కి.మీ మైలేజ్..

**ధర కేవలం రూ.45,000 మాత్రమే..**
**రికార్డ్ స్థాయిలో అమ్మకాలు!**




భారత మార్కెట్లో ఎలక్ట్రిక్ వాహనాలకు డిమాండ్ రోజురోజుకూ పెరుగుతోంది. హీరో మోటోకార్ప్ జూలై 2025లో ఒక నెలలో అత్యధిక ఎలక్ట్రిక్ స్కూటర్ అమ్మకాలను నమోదు చేసింది. ప్రభుత్వ వాహన వెబ్‌సైట్ డేటా ప్రకారం, కంపెనీ 10,489 విడా స్కూటర్లను విక్రయించింది. 2022లో ఎలక్ట్రిక్ టూ-వీలర్ స్కూటర్ మార్కెట్‌లోకి ప్రవేశించిన తర్వాత ఇది మొదటిసారిగా 10,000 యూనిట్ల నెలవారీ అమ్మకాల సంఖ్యను దాటింది.

**గత ఏడాదితో పోలిస్తే 107 శాతం వృద్ధి:**
విడా జూలై 2025 అమ్మకాలు గత సంవత్సరంతో పోలిస్తే 107 శాతం పెరిగాయి (జూలై 2024: 5,067 యూనిట్లు), మార్చి 2025లో కంపెనీ గత నెల అమ్మకాలు 8,040 యూనిట్లను సులభంగా అధిగమించాయి. ఇది గత నెలలో రిటైల్ చేయబడిన 1.02 లక్షల ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహనాల నుండి హీరో మోటోకార్ప్ మొదటిసారిగా 10 శాతం నెలవారీ మార్కెట్ వాటాను సాధించడంలో సహాయపడింది.

**డిమాండ్‌లో భారీ పెరుగుదల:**
అంతేకాకుండా, 2025 సంవత్సరం హీరో మోటోకార్ప్ ఎలక్ట్రిక్ వాహన మార్కెట్‌కు రికార్డు సంవత్సరంగా మారుతోంది. ఈ ఏడాది జనవరిలో 1,626 యూనిట్లు అమ్ముడయ్యాయి. జూలైలో 10,489 యూనిట్లు అమ్ముడయ్యాయి. ఇది గత ఏడు నెలల్లో 545 శాతం వృద్ధిని చూపిస్తుంది. హీరో మోటోకార్ప్ ఎలక్ట్రిక్ వాహనాలకు డిమాండ్ విపరీతంగా పెరుగుతోంది. గత నెలలో విడా అమ్మకాలను పెంచింది. అయితే చాలా తక్కువ ధర కలిగిన కొత్త విడా VX 2 విడుదల చేసింది.

## భారీగా పెరిగిన బంగారం, వెండి ధరలు.. మళ్లీ సామాన్యులకు షాకింగ్

బంగారం, వెండి ప్రియులకు మరోసారి షాకింగ్ న్యూస్ వచ్చేసింది. ఆగస్టు 3, 2025 ఉదయం 6:20 గంటల సమయానికి గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, బంగారం, వెండి ధరలు భారీగా పెరిగాయి. 24 క్యారెట్ల బంగారం ధర 10 గ్రాములకు రూ.1,540 పెరిగి రూ.1,01,350 స్థాయికి చేరగా, 22 క్యారెట్ల బంగారం ధర రూ.92,290కి చేరుకుంది. అదేవిధంగా, వెండి ధర కిలోగ్రాముకు రూ.100 పెరిగి రూ.1,13,000కి చేరింది.



**ఇతర నగరాల్లో బంగారం, వెండి ధరలు**
తెలుగు రాష్ట్రాల్లోని ప్రధాన నగరాలైన హైదరాబాద్, విజయవాడ, విశాఖపట్నంలో బంగారం, వెండి ధరలు దాదాపు ఒకే స్థాయిలో ఉన్నాయి. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.1,01,350, 22 క్యారెట్ల బంగారం రూ.92,290గా ఉంది. వెండి ధర కిలోగ్రాముకు రూ.1,23,000. విజయవాడలో కూడా ఇదే ధరలు కొనసాగుతున్నాయి. చెన్నై, బెంగళూరు, ముంబై వంటి నగరాల్లో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,01,350గా ఉండగా, 22 క్యారెట్ల బంగారం రూ.92,290గా ఉంది. వెండి ధర కిలోగ్రాముకు రూ.1,12,800 నుంచి రూ.1,13,100కి పెరిగింది.

**ధరల పెరుగుదలకు కారణాలు**
బంగారం, వెండి ధరల పెరుగుదలకు అంతర్జాతీయ మార్కెట్ పరిస్థితులు ప్రధాన కారణం. అమెరికా డాలర్ విలువ క్షీణత, భౌగోళిక రాజకీయ అనిశ్చితుల నేపథ్యంలో పెట్టుబడిదారులు సురక్షిత ఆస్తుల వైపు మొగ్గు చూపడం ఈ ధరల పెరుగుదలకు దోహదపడ్డాయి. అమెరికా-చైనా వాణిజ్య ఉద్రిక్తతలు, రష్యా-చైనా వంటి అంశాలు కూడా బంగారం డిమాండ్‌ను పెంచాయి. దేశీయంగా, దిగుమతి సుంకాలు, జీఎస్టీ వంటి పన్నులు ధరలను మరింత పెంచాయి.

**భవిష్యత్తు ధరల అంచనా**
నిపుణుల అంచనాల ప్రకారం 2025 చివరి నాటికి బంగారం ధర 10 గ్రాములకు రూ.1.25 లక్షలకు చేరుకోవచ్చు. అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ఔన్సు ధర $3,100-$3,600 మధ్య ఉండవచ్చని బ్యాంక్ నివేదికలు సూచిస్తున్నాయి. వెండి ధరలు కూడా పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా పారిశ్రామిక వినియోగం పెరగడంతో ఈ ధరల పెరుగుదల మధ్యతరగతి వినియోగదారులకు బంగారం కొనుగోలును భారంగా మార్చింది. కానీ పెట్టుబడిదారులకు ఇది సురక్షిత ఆస్తిగా పరిగణించబడుతోంది.

## క్యాప్‌జెమినీలో 45 వేల ఉద్యోగాలు

**న్యూఢిల్లీ,**
దేశీయ ఐటీ దిగ్గజాలు ఒకవైపు వేలాది మంది సిబ్బందిని తొలగిస్తున్న ప్రస్తుత తరుణంలో క్యాప్‌జెమినీ భారీ స్థాయిలో ఉద్యోగులను నియమించుకోవడానికి సిద్ధమైంది. ప్రస్తుత సంవత్సరంలో 45 వేల మంది సిబ్బందిని రిక్రూట్ చేసుకోనున్నట్టు, కృత్రిమ మేధస్సుపై ప్రత్యేక దృష్టి సారించడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్టు కంపెనీ సీఈవో అశ్విన్ యార్ది తెలిపారు. ప్రస్తుతం సంస్థకు భారత్‌లో 1.75 లక్షల మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. నిర్వహణ ఖర్చులు తగ్గించుకోవడానికి క్లయింట్లు అధిక ప్రాధాన్యతనివ్వడంతోపాటు సామర్థ్యాన్ని మెరుగుపరుచుకోవడానికి పెద్దపీట వేస్తున్నట్టు చెప్పారు. ఈ ఏడాది దేశీయంగా 50 కళాశాల నుంచి వీరిని తీసుకోనున్నట్టు ఆయన ప్రకటించారు.




## ఆసియా కప్ వేదికలు ఖరారు.. టైమింగ్ తెలుసా..?


ఈ ఏడాది పురుషుల ఆసియా కప్ (Asia Cup 2025) తటస్థ వేదికపై జరుగనుంది. భారత క్రికెట్ నియంత్రణ మండలి ఆమోదం తెలపడంతో ఈమధ్యే ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ACC) షెడ్యూల్ విడుదల చేసింది. సెప్టెంబర్ 9 నుంచి 28 వరకూ యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ వేదికగా టీ20 ఫార్మాట్లో ఆసియా కప్ టోర్నీని నిర్వహించనున్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం ఏసీసీ ఆసియా కప్ మ్యాచ్‌ల వేదికలను ఖరారు చేసింది. దుబాయ్, అబుదాబీలో మ్యాచ్‌లు జరపాలని ఏసీసీ నిర్ణయించింది. యూఏఈ కాలమానం ప్రకారం సాయంత్రం 6 గంటలకు (భారత కాలమానం ప్రకారం రాత్రి 730 గంటలకు) మ్యాచ్‌లు ప్రారంభం అవుతాయయని ఏసీసీ వెల్లడించింది.'ఏసీసీ టీ20 ఆసియా కప్ వేదికలు, మ్యాచ్ సమయాలను నిర్ణయించాం. ఈ మెగా టోర్నీ సందర్భంగా స్టేడియాలు కిక్కిరిసి పోతాయని భావిస్తున్నాం. ఆసియా




ఖండంలోని అత్యుత్తమ జట్లు ఈ ప్రతిష్ఠాత్మక ట్రోఫీ కోసం కొదమ సింహాల్లా తలపడనున్నాయి. ఉపఖండం వ్యాప్తంగా అభిమానులకు ఈ టోర్నీ అసలైన క్రికెట్ మజాను పంచనుంది ' అని ఏసీసీ అధ్యక్షుడు మొహ్సిన్ నక్వీ తెలిపాడు.రౌండ్ రాబిన్ పద్ధతిలో జరుగునున్న ఆసియా కప్‌లో 8 జట్లు పోటీపడనున్నాయి. భారత్, శ్రీలంక, పాకిస్థాన్, బంగ్లాదేశ్, అఫ్గనిస్థాన్, యుఏఈ, ఒమన్, హాంకాంగ్ జట్లు టైటిల్ పోరుకు సిద్ధమవుతున్నాయి. 19 రోజుల పాటు జరిగే ఆసియా కప్‌లో లీగ్ మ్యాచ్‌లతో కలిపి 19 మ్యాచ్‌ల ఉంటాయి. సెప్టెంబర్ 15న రెండు మ్యాచ్‌లు నిర్వహించనున్నారు. తొలిపోరులో ఒమన్ జట్టు ఆతిథ్య యూఏఈని ఢీకొట్టనుంది. అనంతరం.. శ్రీలంక జట్టు హాంకాంగ్‌తో తలపడనుంది. భారత జట్టు లీగ్ మ్యాచ్‌ల విషయానికొస్తే సెప్టెంబర్ 10న యూఏఈతో, సెప్టెంబర్ 14న పాకిస్తాన్‌తో, సెప్టెంబర్ 19న ఒమన్‌తో ఆడనుంది. టీమిండియా సూపర్ -4 మ్యాచ్‌ల తేదీలు లీగ్ ఫలితాలపై ఆధారపడనున్నాయి. సెప్టెంబర్ 28న ఫైనల్ మ్యాచ్‌తో విజేత ఎవరో తేలిపోనుంది.

## సెంచరీతో మెరిసిన మిస్టర్ 360.. తొలిసారి ఛాంపియన్‌గా దక్షిణాఫ్రికా

ఈ ఏడాది దక్షిణాఫ్రికా పట్టిందల్లా బంగారమే అవుతోంది. ఈమధ్యే ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ టైటిల్ గెలుపొందిన సఫారీ జట్టు.. వరల్డ్ ఛాంపియన్స్ ఆఫ్ లెజెండ్స్ లీగ్ విజేతగానూ అవతరించింది. ఏబీ డివిలియర్స్ (120 నాటౌట్) మెరుపు శతకంతో ప్రొటీస్ జట్టు తమ కలను సాకారం చేసుకుంది. పాకిస్తాన్ ఛాంపియన్స్‌తో జరిగిన ఫైనల్లో మిస్టర్ 360 విధ్వంసం సృష్టించాడు. కేవలం 60 బంతుల్లోనే డివిలియన్స్ సెంచరీ బాదేయగా.. దక్షిణాఫ్రికా ఛాంపియన్స్. 9 వికెట్ల తేడాతో గెలుపొందింది. దాంతో, రెండో సీజన్‌లో ట్రోఫీని అందుకున్న పాక్ రన్నరప్‌గా సరిపెట్టుకుంది.మాజీ ఆటగాళ్లు ఒక్క చోట చేరి ఆడుతున్న వరల్డ్ ఛాంపియన్స్ ఆఫ్ లెజెండ్స్‌లో దక్షిణాఫ్రికా విజేతగా నిలిచింది. లీగ్ దశ నుంచి దుమ్మురేపుతున్న సఫారీ జట్టు ఫైనల్లోనూ పంజా





విసిరింది. ఇండియా ఛాంపియన్స్ సెమీస్ నుంచి వైదొలగడంతో పాకిస్తాన్ ఛాంపియన్స్‌తో తలపడిన జాక్వెస్ కలిస్ నేతృత్వంలోని ప్రొటీస్ జట్టు సూపర్ విక్టరీ కొట్టింది. తొలుత ఆడిన పాక్‌కు ఓపెనర్ షర్జీల్ ఖాన్ (76) శుభారంభం ఇచ్చాడు. మిడిలార్డర్‌లో ఉమర్ అమిన్(36), అసిఫ్ అలీ(28)లు రాణించడంతో పాక్ నిర్ణీత ఓవర్లలో రన్స్ చేసింది.

**తొలి వికెట్‌కు 72 రన్స్**
అనంతరం పాక్ నిర్దేశించిన భారీ ఛేదనను సఫారీ ఓపెనర్లు ఏబీ డివిలియర్స్(120 నాటౌట్), హషీం ఆమ్లా(18) ధాటిగా ఆరంభించారు. తొలి వికెట్‌కు 72 రన్స్ కలిపిన ఈ జోడీని అజ్మల్ విడదీశాడు. అతడి బౌలింగ్‌లో ఆమ్లా షాట్‌కు యత్నించి రాయిస్ చేతికి చిక్కాడు. తొలి వికెట్ పడినా.. డివిలియర్స్ తన జోరు తగ్గించలేదు. జీన్ పాలు డుమినీ(50 నాటౌట్)తో కలిసి పాక్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. ఇద్దరూ దంచేయడంతో ప్రొటీస్ జట్టు గెలుపు దిశగా సాగింది. 12 ఫోర్లు, 7 సిక్సర్లు బాదిన డివిలియర్స్ శతకం సాధించగా.. డుమినీ సూపర్ ఫిఫ్టీతో తమ జట్టును మొదటిసారి ఛాంపియన్‌గా నిలిపారు. దాంతో, రెండో పర్యాయం టైటిల్ ముద్దాడాలనుకున్న పాక్ ఆశలు ఆవిరయ్యాయి.

# స్పోర్ట్స్

## ఇక చెన్నై సూపర్ కింగ్స్‌కు బ్యాటింగ్ సమస్య కాదు..

**గత సీజన్‌లో ప్రదర్శనపై మహేంద్ర సింగ్ ధోనీ కామెంట్స్ వైరల్..!**




రీతురాజ్ గైక్వాడ్ తిరిగి వస్తే రాబోయే ఐపీఎల్ (IPL 2026) సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ బ్యాటింగ్ మరింత బలపడుతుందని ఆ జట్టు సీనియర్ ప్లేయర్, కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ అభిప్రాయపడ్డాడు. గత సీజన్‌లో కెప్టెన్ గైక్వాడ్ మధ్యలోనే మోచేయి గాయం కారణంగా టోర్నీకి దూరమైన విషయం తెలిసిందే. దాంతో గైక్వాడ్ స్థానంలో ధోనీ సీఎస్‌కే కెప్టెన్సీ బాధ్యతలు స్వీకరించాడు. ఐదుసార్లు చాంపియన్‌గా నిలిచిన జట్టు బ్యాటింగ్ ఇబ్బందికరంగా ఉన్నది. ముగిసిన గత సీజన్‌లో 14 మ్యాచుల్లో కేవలం నాలుగు విజయాలతో పాయింట్ల పట్టికలో పదో స్థానంలో నిలిచింది. చెన్నైలో జరిగిన ఓ ప్రైవేట్ కార్యక్రమంలో ఎంఎస్ ధోనీ మాట్లాడుతూ.. చెన్నై జట్టు గైక్వాడ్‌ను కొనసాగిస్తుందని తెలిపాడు. బ్యాటింగ్ ఆర్డర్ గురించి కొంచెం ఆందోళన పడ్డామని.. కానీ ప్రస్తుతం బ్యాటింగ్ ఆర్డర్ స్థిరపడిందని భావిస్తున్నానని చెప్పారు. గాయపడ్డ రీతురాజ్ గైక్వాడ్ తిరిగి వస్తాడంటూ సంతోషం వ్యక్తం చేశాడు.ఈ ఏడాది చివర్లో మినీ వేలంతో జట్టును మరింత బలోపేతం చేయడానికి ఫ్రాంచైజీ ప్రయత్నిస్తుందని తెలిపాడు. తాము ఈ సీజన్‌లో నిర్లక్ష్యంగా ఉన్నామని తాను చెప్పలేనని.. అయితే, అధిగమించాల్సిన లోపాలు కొన్ని ఉన్నాయని తెలిపాడు. డిసెంబర్‌లో జరుగబోయే మినీ వేలంతో ఆ లోపాలను అధిగమించేందుకు ప్రయత్నం చేస్తామని చెప్పాడు. ఏప్రిల్ 8న ముల్లన్‌పూర్‌లో పంజాబ్ కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో రీతురాజ్ గైక్వాడ్ చివరి మ్యాచ్ ఆడాడు. ఈ సందర్భంగా ధోనీ గత రెండు సీజన్లలో సూపర్ కింగ్స్ ప్రదర్శన ఊహించినదాని కంటే బాగా లేదని అంగీకరించాడు. లోపాలను గుర్తించడం జట్టుకు ముఖ్యమని సీనియర్ ఆటగాడు తెలిపాడు. గత సీజన్‌లో జట్టుకు అంతా ఏమీ బాగా జరుగలేదని.. ఆశించిన మేర ప్రదర్శన ఇవ్వలేకపోయామని చెప్పాడు. కానీ, తప్పిదాల నుంచి నేర్చుకోవడం ముఖ్యమైందని తాను భావిస్తున్నానని.. ఈ సీజన్ బాగా లేదని.. ఎక్కడ తప్పుడు జరిగిందనే ప్రశ్నను ఎదుర్కోవాల్సి ఉంటుందని.. ఇదే ప్రశ్న తాము గత ఏడాది కూడా ఎదుర్కొన్నామని చెప్పుకొచ్చాడు టీమిండియా మాజీ కెప్టెన్.

# రీ-రిలీజ్‌లో రికార్డుల మోత మోగిస్తున్న అతడు

## అడ్వాన్స్ బుకింగ్స్‌తోనే రూ.కోటి మార్క్..




సూపర్ స్టార్ మహేష్ బాబు నటించిన బ్లాక్‌బస్టర్ చిత్రం అతడు రీ రిలీజ్ కాబోతున్న విషయం తెలిసిందే. మహేశ్ బాబు బర్త్‌డే సందర్భంగా ఆగష్టు 09న ఈ చిత్రం విడుదల కాబోతుంది. ఈ సందర్భంగా మూవీ అడ్వాన్స్ బుకింగ్ స్టార్ట్ చేశారు మేకర్స్. అయితే ఈ బుకింగ్స్‌లో అరుదైన రికార్డు సొంతం చేసుకుంది చిత్రం. రీ రిలీజ్ ఇంకా వారం ఉండగానే అడ్వాన్స్ బుకింగ్స్‌లో రూ.కోటి మార్క్‌ని అందుకుంది. దీంతో రీ రిలీజ్‌లో ఈ మార్క్ అందుకున్న తొలి చిత్రంగా నిలిచింది. త్రివిక్రమ్ దర్శకత్వం వహించిన ఈ సినిమాకు మురళి మోహన్ నిర్మాతగా వ్యవహరించాడు.




# ఓజీ ఫీవర్.. మహేశ్ బాబు రికార్డ్ బీట్ చేసిన పవన్ కల్యాణ్.. !

హరిహరవీరమల్లు పార్ట్ 1 బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో టాక్ తెచ్చుకోకపోవడంతో పవన్ కల్యాణ్ అభిమానుల ఆశలన్నీఓజీ సినిమాపైనే ఉన్నాయి. ఇప్పటికే రిలీజ్ చేసిన ఓజీ గ్లింప్స్ నెట్టింటిని షేక్ చేస్తుండగా.. తాజాగా Fire Storm అంటూ రిలీజ్ చేసిన ఫస్ట్ సింగిల్ గూస్‌బంప్స్ తెప్పిస్తోంది. కాగా మూడేళ్ల తర్వాత మహేశ్ బాబు రికార్డును అధిగమించి వార్తల్లో నిలిచాడు పవన్‌కల్యాణ్ .శనివారం మధ్యాహ్నం విడుదలైన ట్రాక్ సినిమాకే హైలెట్‌గా ఉండబోతుందని చెప్పకనే చెబుతోంది. ఈ ట్రాక్ 24 గంటల్లోనే 6.2 మిలియన్లకుపైగా వ్యూస్, 8,30,000కుపైగా లైక్స్‌తో మహేశ్‌బాబు సర్కార్ వారి పాటలోని కళావతి సాంగ్‌పై ఉన్న 8,06,000 లైక్స్ రికార్డును బీట్ చేసింది. ఈ రెండు పాటలను ఎస్ థమన్ కంపోజ్ చేయడం విశేషం. థమన్ మ్యూజికల్ జర్నీలో ఇది అరుదైన మైల్ స్టోన్‌లో అనడంలో ఎలాంటి సందేహం లేదు. గ్యాంగ్‌స్టర్ యాక్షన్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఓజీపై అంచనాలు భారీగానే ఉన్నాయి. సుజిత్ డైరెక్ట్ చేస్తున్న ఓజీ చిత్రంలో ప్రియాంకా అరుళ్ మోహన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఇమ్రాన్ హాష్మీ, అర్జున్ దాస్, ప్రకాశ్ రాజ్, శామ్, శ్రియా రెడ్డి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై డీవీ దానయ్య నిర్మిస్తున్నారు. ఓజీకి ఎస్ థమన్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఓజీ ఈ ఏడాది సెప్టెంబర్ 25న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కానుంది.

# ఆఫర్స్ కోసం వయ్యారి ఎదురుచూపులు..




తెలుగు సినిమా ప్రపంచంలో తొలి చిత్రంతోనే కుర్రకారును ఆగం చేసింది. అందం, అభినయంతో మెస్మరైజ్ చేసిన ఈ వయ్యారి.. నటిగా ప్రశంసలు అందుకుంది. కానీ ఆశించిన స్థాయిలో మాత్రం అవకాశాలు అందుకోవడం లేదు. ఫస్ట్ మూవీతోనే హిట్టుకొట్టిన ఈ బ్యూటీకి అంతగా ఆఫర్స్ రావడం లేదు.ప్రస్తుతం సోషల్ మీడియాలో చీరకట్టులో క్రేజీ ఫోటోలతో మాయ చేస్తుంది. ఈ అమ్మడుకు ఇన్ స్టాలో 20 లక్షలకు పైగా ఫాలోవర్స్ ఉన్నాయి. తాజాగా చీరకట్టులో అందాల మాయ చేస్తుంది ఈ వయ్యారి. సైడ్ యాంగిల్ ఫోటోస్ షేర్ చేస్తూ మరింత అందంగా కనిపిస్తుంది. ఇంతకీ బ్యూటీని గుర్తుపట్టారా.. ?ఆమె మరెవరో కాదు.. హీరోయిన్ ప్రియాంక జవాల్కర్. అనంతపురంకు చెందిన ఈ అమ్మాయి.. విజయ్ దేవరకొండ నటించిన టాక్సీవాలా సినిమాతో కథానాయికగా వెండితెరకు పరిచయమైంది. ఈ సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఈ అమ్మడు.. ఆ తర్వాత స్టార్ హీరోయిన్ అవుతుందని అనుకున్నారు.కానీ ఈ బ్యూటీకి ఆశించిన స్థాయిలో ఆఫర్స్ రాలేదు. పలు సినిమాల్లో గెస్ట్ రోల్స్ చేసిన ఈ అమ్మడు.. ఇటీవలే మ్యాడ్ స్క్వేర్ సినిమాతో మరోసారి ఆడియన్స్ ముందుకు వచ్చింది. ప్రస్తుతం ఆఫర్స్ కోసం ఈ అమ్మడు ఆసక్తిగా ఎదురుచూస్తుంది. సోషల్ మీడియాలో నిత్యం క్రేజీ ఫోటోస్ షేర్ చేస్తుంది.ఇప్పటివరకు తెలుగులోనే పలు చిత్రాల్లో నటించింది ప్రియాంక. తిమ్మరుసు, ఎస్ఆర్ కళ్యాణ మండపం సినిమాలతో హిట్స్ అందుకున్న ఈ బ్యూటీ.. ఇప్పటికీ సరైన బ్రేక్ మాత్రం రావడం లేదు. ఒకటి రెండు చిత్రాల్లో సెకండ్ హీరోయిన్.. గెస్ట్ రోల్స్ మాత్రమే ఆఫర్స్ వస్తున్నాయి

# రవితేజ 'మాస్ జాతర' నుంచి సెకండ్ సింగిల్

మాస్ మహారాజ రవితేజ హీరోగా శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తున్న తాజా చిత్రం 'మాస్ జాతర'. ఈ చిత్రానికి భాను భోగవరపు దర్శకత్వం వహిస్తుండగా.. సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. ఈ చిత్రం ఆగష్టు 27న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఈ సందర్భంగా వరుస ప్రమోషన్స్ మొదలుపెట్టింది చిత్రయూనిట్. తాజాగా ఈ మూవీ నుంచి సెకండ్ సింగిల్ అప్‌డేట్‌ను పంచుకుంది. ఈ మూవీ నుంచి సెంకడ్ సింగిల్ సాంగ్ ఒలే ఒలే ప్రోమోను రేపు (ఆగస్టు 4న) ఉదయం 11 గంటల 8 నిమిషాలకు విడుదల చేయనున్నట్లు తెలిపింది. పూర్తి లిరికల్ సాంగ్ ఆగస్టు 5న విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. ఈ విషయాన్ని తెలియజేస్తూ చిత్ర యూనిట్ ఒక ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేసింది. భీమ్స్ సిసిరోలియో ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు.




# తెలుగులోకి రాబోతున్న కన్నడ బ్లాక్ బస్టర్ 'సు ఫ్రమ్ సో'




చిన్న సినిమాగా విడుదలై కన్నడలో బ్లాక్ బస్టర్ విజయం సాధించిన సినిమా తెలుగులో విడుదల కాబోతుంది. ఈ సినిమా తెలుగు రైట్స్‌ని ప్రముఖ టాలీవుడ్ బ్యానర్ మైత్రీ మూవీ మేకర్స్ దక్కించుకుంది. త్వరలోనే ఈ సినిమా విడుదల తేదీని ప్రకటించనున్నట్లు తెలిపింది. జూలై 25న విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టిస్తూ, విశ్లేషకుల ప్రశంసలు అందుకుంటోంది. రాజ్ బి శెట్టి సహ-నిర్మాతగా వ్యవహరించిన ఈ చిత్రాన్ని జెపి తుమినాడ్ దర్శకత్వం వహించారు. హారర్ కామెడీ జానర్‌లో తెరకెక్కిన ఈ చిత్రం, వినూత్నమైన కథాంశంతో కామెడీ బ్యాక్‌డ్రాప్‌లో తెరకెక్కింది. తాజాగా ఈ చిత్రం కన్నడలో అరుదైన రికార్డును నమోదు చేసుకుంది. కేవలం రూ.3 కోట్ల బడ్జెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రం ఇప్పటివరకు రూ.28 కోట్ల వరకు వసూళ్లను రాబట్టింది. అంతేగాకుండా కేవలం మూడు రోజుల్లోనే ఈ చిత్రం 3.80 లక్షలకు పైగా టిక్కెట్లు అమ్ముడై, ఒకే రోజులో ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లో అత్యధిక టిక్కెట్లు అమ్ముడైన కన్నడ చిత్రంగా రికార్డు సృష్టించింది.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**